



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 290 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 26 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 290 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 26 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# గత ఐదేళ్ల పాలనను మర్చిపోండి..
# భయాలకు తావులేదు

## : పారిశ్రామికవేత్తల సమావేశంలో చంద్రబాబు

- వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలకు అధిక ప్రోత్సాహకాలు అందిస్తామన్న ముఖ్యమంత్రి
- ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడి
- టెక్నాలజీతో సుపరిపాలన, పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామన్న ముఖ్యమంత్రి
- సంపద సృష్టి ద్వారా పేదలకు సంక్షేమం అందించడమే ధ్యేయమన్న చంద్రబాబు






**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు నెలకొల్పే పరిశ్రమలకు అధిక ప్రోత్సాహకాలు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశ్రామికవేత్తలకు స్పష్టం చేశారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను, ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆయన వివరించారు. గత ఐదేళ్ల పాలన తాలూకు చేదు అనుభవాలను పెట్టుబడిదారులు మరిచిపోవాలని, ఇకపై అలాంటి భయాలకు తావులేదని చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించేలా నూతన విధానాలు తీసుకొస్తున్నామని తెలిపారు. "ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబడులు పెట్టండి. రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, హైటెక్ పరిశ్రమలకు అనువుగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు గూగుల్ వంటి సంస్థలు రానున్నాయి, విశాఖ కేంద్రంగా సీ-కేబుల్ కూడా ఏర్పాటు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మంచి అవకాశాలు ఉన్నాయని, అమరావతి పరిసరాల్లో కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం వ్యాలీ, ఇన్నోవేషన్స్‌పై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టి జరగాలని, ఆ సంపదను పేదలకు సంక్షేమ రూపంలో అందించి,

వివరాలు 2లో..

## ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం

- జులై 2 నుంచి ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కేడర్‌కు లోకేశ్ పిలుపు
- తల్లికి వందనం, మెగా డీఎస్సీ వంటి హామీల అమలు ప్రస్తావన
- అహంకారం వీడి, ఓర్పు సహనంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచన
- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ఏర్పాటు అన్న మంత్రి
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్న లోకేశ్




**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వ విజయాలను జులై 2వ తేదీ నుంచి ప్రతి ఇంటికీ చేరవేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదని, వారి సేవలను తప్పనిసరిగా గుర్తిస్తామని ఈ సందర్భంగా లోకేశ్ హామీ ఇచ్చారు. ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు, తాను ప్రతిరోజూ ఐదుగురు ప్రజలు, ఐదుగురు కార్యకర్తలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, పార్టీ అంతర్గత

వివరాలు 2లో..

## భారత్‌తో చర్చలకు సిద్ధం

### పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

- సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో టెలిఫోన్ సంభాషణ
- వివిధ అంశాలపై చర్చించడానికి పాక్ సుముఖంగా ఉందన్న షరీఫ్
- ఉగ్రవాదాన్ని నిర్మూలించే వరకు పాకిస్థాన్‌తో చర్చలు ఉండవన్న భారత్



**పెన్ పవర్ డెస్క్:**ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై

వివరాలు 2లో..

## ఫేమ్ ఉంటే సరిపోదు

### రాజకీయాలపై అవగాహన ఉండాలి: విజయ్ ఆంటోనీ



- రాజకీయాల్లో ఎంట్రీపై విజయ్ ఆంటోనీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన తనకు లేదన్న విజయ్ ఆంటోనీ
- ప్రజల మద్దతు ఉంటేనే రాజకీయాల్లో రాణించగలరని వ్యాఖ్య
- ఫేమ్ చూసి రాజకీయాల్లోకి రాలేమన్న హీరో
- సినీ పరిశ్రమలో డ్రగ్స్ వాడకం ఎప్పటినుంచో ఉందని ఆరోపణ
- విజయ్ నటించిన 'మార్గన్' జూన్ 27న విడుదల

వివరాలు 2లో..

## మళ్లీ అణ్వాయుధ కార్యక్రమాలు చేపడితే తీవ్ర పరిణామాలు

### ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



- ఇరాన్ యురేనియం శుద్ధిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- అణ్వాయుధాల జోలికి వెళ్తే మళ్లీ దాడులు తప్పవని వెల్లడి
- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ విరమణకు పుతిన్ సాయాన్ని తిరస్కరించిన ట్రంప్
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని ట్రంప్ ప్రకటన

వివరాలు 2లో..

## లిక్కర్ స్కామ్ విచారణకు డుమ్మా కొట్టిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

- విచారణకు హాజరయ్యేందుకు మూడు రోజుల గడువు కోరిన మోహిత్ రెడ్డి
- ఈ కేసులో ఏ-39గా ఉన్న మోహిత్
- ఇప్పటికే ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మోహిత్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసు దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈరోజు విచారణకు హాజరుకావాలని ఆదేశించినప్పటికీ, ఆయన సిట్ ఎదుట హాజరుకాలేదు.

వివరాలు 2లో..




## సింగయ్య మృతి కేసు... క్వాష్ పిటిషన్ వేసిన జగన్

- జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా విషాదం
- జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి
- ఈ కేసులో ఏ2గా జగన్
- ఇప్పటికే డ్రైవర్ అరెస్ట్
- జగన్ బుల్లెట్ ప్రూఫ్ వాహనం సీజ్



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత జగన్ ఇటీవలి పల్నాడు జిల్లా సత్తెనపల్లి పర్యటన సందర్భంగా విషాదకర ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. మొత్తం ముగ్గురు వ్యక్తులు ఈ పర్యటన సందర్భంగా చనిపోయారు. జగన్ వాహనం

వివరాలు 2లో..

## మాకు ఇండియా ఫస్ట్... కొందరికి మోదీ ఫస్ట్



**పెన్ పవర్ డెస్క్:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ నేత శశిథరూర్ ప్రశంసించడంపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. "మాకు దేశమే ప్రథమం, కానీ కొందరు వ్యక్తులకు మోదీయే ప్రథమం" అంటూ శశిథరూర్ ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం చేపట్టిన దౌత్యపరమైన చర్యలపై 'ది హిందూ' పత్రికలో శశిథరూర్ రాసిన వ్యాసం చుట్టూ జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాసంలో, ప్రధానమంత్రి మోదీ శక్తి, చైతన్యం, ప్రపంచ వేదికపై నిమగ్నమవ్వాలనే ఆయన తపన భారతదేశానికి "ప్రధాన ఆస్తి"గా నిలుస్తోందని,

వివరాలు 2లో..

- మోదీని పొగిడిన శశిథరూర్‌పై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్‌పై థరూర్ ఆర్టికల్‌తో కాంగ్రెస్‌లో దుమారం
- థరూర్ వ్యాఖ్యలు వ్యక్తిగతమే, పార్టీవి కావన్న కాంగ్రెస్

## శుభాంశు శుక్లా ప్రయాణం ప్రారంభం..
## ఫాల్కన్ 9 టేకాఫ్ సక్సెస్..

- అంతరిక్షంలోకి మామిడి తాండ్ర, పెసరపప్పు హల్వా, క్యారెట్ హల్వా తీసుకెళ్లిన శుక్లా
- 14 రోజుల పాటు అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు
- సూక్ష్మ గురుత్వాకర్షణలో మెంతి, పెసర వంటి విత్తనాలు మొలకెత్తే తీరుపై అధ్యయనం



**పెన్ పవర్ డెస్క్:**భారత అంతరిక్ష యాత్రలో చరిత్రాత్మక క్షణం ఆవిష్కృతమైంది.. మన వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర ప్రారంభమైంది. అమెరికాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్ టేకాఫ్ విజయవంతమైంది. శుభాంశు శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములతో

వివరాలు 2లో..

## సుగవాసి బాలసుబ్రహ్మణ్యంకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగన్

- వైసీపీలోకి చేరిన టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం
- ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన సుగవాసి
- 2024 ఎన్నికల్లో రాజంపేట నుంచి టీడీపీ అభ్యర్థిగా ఓటమి

వివరాలు 2లో..



## చంద్రబాబు, లోకేశ్ లను తొక్కిపెట్టి నార తీయాలి కదా?

- కూటమి ప్రభుత్వంపై రోజా తీవ్ర విమర్శలు
- మహిళల అక్రమ రవాణాపై పవన్ ఎందుకు స్పందించడం లేదని నిలదీత
- ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే కూటమి గెలిచిందని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలోని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో మహిళల అక్రమ రవాణా అంశంపై జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆమె సూటిగా ప్రశ్నించారు. తమ అధినేత జగన్ సభలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను అడ్డుకునేందుకే ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. తాజాగా మీడియా ప్రతినిధులతో మాట్లాడిన రోజా... కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. "పాలనను పక్కనపెట్టి దాడులు, అరాచకాలకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వంపై

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# తొలి అడుగు

**నాడు వైసీపీ.. నేడు టీడీపీ.. సేమ్ టు సేమ్.. సక్సెస్ రేటు ఎంత?**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడూ అంతే. ఒకరు ప్రారంభించిన కార్యక్రమాన్ని మరొకరు మొదలు పెడతారు. ఆ కార్యక్రమం సక్సెస్ అయిందా? లేదా అన్నది చూడరు. 2019 ఎన్నికల్ల వైసీపీ గెలిచిన తర్వాత అనేకసంక్షేమ పథకాలను అమలు చేసింది. దాదాపు రెండున్నర లక్షల కోట్ల రూపాయల డబ్బులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో వైసీపీ ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యేలను గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేసింది. గడప గడపకు ప్రభుత్వం అని పేరుపెట్టింది. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే డిజైన్ తో టీడీపీ కార్యక్రమాన్ని సిద్ధం చేసింది.

**విజయయాత్ర పేరుతో...**

ఇంటింటికి తొలి అడుగు విజయయాత్రగా నామకరణం చేసింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యేలకు చంద్రబాబు ఆదేశించారు. అంటే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సి ఉంటుంది. సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే చాలా వరకూ అమలు చేశామని, పింఛను నాలుగు వేల రూపాయలు ఇవ్వడంతో పాటు దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం, తల్లికి వందనం పథకం కింద పదమూడు వేల రూపాయలను ఒక్కొక్కరికి ఇవ్వడంతో పాటు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళల ఉచిత బస్సు అమలు చేస్తామని చెప్పడం వంటివి చేయాలని చంద్రబాబు ఎమ్మెల్యేలకు, ప్రజప్రతినిధులకు చెప్పారు.

**క్షేత్రస్థాయిలో నివేదిక...**

జులై ఒకటో తేదీ నుంచి అన్ని నియోజకవర్గాల నుంచి క్షేత్రస్థాయిలో నివేదికలను చంద్రబాబు తెప్పించుకుని ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తారట. ఉచిత ఇసుక, మద్యం వంటి విషయాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఆరోపణలు ఎదుర్కొనడంతో వారిని కూడా జనం వద్దకు పంపాలన్నది చంద్రబాబు ప్రయత్నం. గత ఏడాది నుంచి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వారికి వివరించి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా నియోజకవర్గం పరంగా ఏమి మంచి జరిగిందో జనాలకు వివరించి వారిలో ఏదైనా అసంతృప్తి ఉంటే దానిని తొలగించే ప్రయత్నం చేయాలని చంద్రబాబు ఆలోచన. అయితే జనం నుంచి ఎలాంటి స్పందన వస్తుందన్నది ఎమ్మెల్యేలకు అంతుచిక్కడం లేదు.

**ప్రభుత్వంపై సానుకూలత ఉన్నప్పటికీ...**

చంద్రబాబు చేయించిన సర్వేల్లో ప్రభుత్వంపై సానుకూలత ఉన్నప్పటికీ ఎమ్మెల్యేల్లో ఎక్కువగా అసంతృప్తి ఉందని తేలింది. అందులో కొత్తగా ఎన్నికైన దాదాపు ఎనభై మంది ఎమ్మెల్యేల్లో అధిక శాతం కూడా ఉండటంతో వారిని ప్రజలతో మమేకం చేయాలని చంద్రబాబు ఈ కార్యక్రమాన్నితలపెట్టినట్లు కనపడుతుంది. దీంతో పాటు క్యాడర్ ను కూడా కలుపుకుని ఈ కార్యక్రమంలో పాల్గొనగలిగితే ఎమ్మెల్యేలకు, క్యాడర్ కు మధ్య ఉన్న గ్యాప్ కూడా తొలగిపోతుందని భావిస్తున్నారు. ఎన్నికలకు ముందు హడావిడి కాకుండా నాలుగేళ్ల ముందు నుంచే చర్యలు తీసుకోవడంతో పాటు కార్యకర్తలను కూడా మోటివేట్ చేయడం ఈ కార్యక్రమం లక్ష్యంగా కనిపిస్తుంది. మరి ఈ కార్యక్రమం ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది.

### శుభాంశు శుక్లా ప్రయాణం ప్రారంభం..

## ఫాల్కన్ 9 టేకాఫ్ సక్సెస్..

- మొదటి పేజీ తరువాయి

ఫాల్కన్ రాకెట్ అంతరిక్ష కేంద్రానికి బయలుదేరింది. మధ్యాహ్నం 12:01 గంటలకు రాకెట్ టేకాఫ్ అయింది. దాదాపు 28 గంటల పాటు జరగనున్న ఈ ప్రయాణం రేపు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో అంతరిక్ష కేంద్రానికి రాకెట్ అనుసంధానంతో ముగుస్తుంది. శుభాంశు శుక్లా బృందం 14 రోజుల పాటు అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు చేయనుంది. ఈ చారిత్రక యాక్సియమ్-4 మిషన్ ద్వారా భారత్, పోలాండ్, హంగేరీ దేశాలు 40 ఏళ్లకు పైగా విరామం తర్వాత మానవసహిత అంతరిక్ష యాత్రలను పునఃప్రారంభించాయి. ఈ మూడు దేశాలు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఒకేసారి మిషన్ నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. శుభాంశు శుక్లా తన 14 రోజుల అంతరిక్ష పర్యటనలో పలు కీలకమైన శాస్త్రీయ ప్రయోగాలు చేపట్టనున్నారు. ముఖ్యంగా ఇస్రో-డీబీటీ స్పేస్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ కింద మెంతి, పెసర వంటి భారతీయ ఆహార ధాన్యాల విత్తనాలు సూక్ష్మ గురుత్వాకర్షణలో

ఎలా మొలకెత్తుతాయో అధ్యయనం చేస్తారు. ఈ విత్తనాలను తిరిగి భూమికి తీసుకొచ్చి, వాటి మనుగడ సామర్థ్యాన్ని పరిశీలిస్తారు.

దీర్ఘకాల అంతరిక్ష ప్రయాణాలకు, భవిష్యత్తులో అంతరిక్ష వ్యవసాయానికి ఉపయోగపడే బయో-రీజెనరేటివ్ వ్యవస్థల రూపకల్పనపై కూడా శుక్లా పరిశోధనలు చేస్తారు. నాసా హ్యూమన్ రీసెర్చ్ ప్రోగ్రామ్‌లో భాగంగా వ్యోమగాముల ఆరోగ్యం, సూక్ష్మ గురుత్వాకర్షణకు అనుగుణంగా మారడం వంటి ఐదు సంయుక్త అధ్యయనాల్లోనూ ఆయన పాల్గొంటారు. తనతో పాటు మామిడి తాండ్ర, పెసరపప్పు హల్వా, క్యారెట్ హల్వా వంటి భారతీయ వంటకాలను ఆయన అంతరిక్షంలోకి తీసుకెళ్లారు.

# గత ఐదేళ్ల పాలనను మర్చిపోండి.. భయాలకు తావులేదు

- మొదటి పేజీ తరువాయి

పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందించడమే తన లక్ష్యమని చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో ఐటీతో అభివృద్ధికి బాటలు వేశామని, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై దృష్టి సారించామని చెప్పారు. టెక్నాలజీ ద్వారా సామాన్యులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఆయన అన్నారు. ఆర్థిక అసమానతలు

తగ్గించేందుకు పారిశ్రామికవేత్తలు కూడా ముందుకు వచ్చి, సామాజిక బాధ్యతగా పేదలకు సాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సుగవాసి బాలసుబ్రహ్మణ్యంకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగన్

రాయలసీమ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీ అధినేత జగన్ సమక్షంలో ఆయన వైసీపీ కండువా కప్పుకున్నారు. రాజంపేట టీడీపీలో తనకు ఎదురవుతున్న అవమానాల కారణంగానే పార్టీని వీడి, వైఎస్ జగన్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు బాలసుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా తెలిపారు. సుగవాసి పాలకొండ్రాయుడి రాజకీయ వారసుడిగా 1995లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన బాలసుబ్రహ్మణ్యం, రాయచోటి జడ్పీటీసీ సభ్యుడిగా విజయం సాధించారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి కడప జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2001లో మరోసారి రాయచోటి జడ్పీటీసీగా ఎన్నికయ్యారు. 2012లో జరిగిన రాయచోటి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ఇటీవల జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట శాసనసభ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి ఓటమి చవిచూశారు. టీడీపీలో తనకు జరుగుతున్న అవమానాలను భరించలేకే ఆయన వైసీపీలో చేరినట్టు తెలిపారు.

# మళ్లీ అణ్వాయుధ కార్యక్రమాలు చేపడితే తీవ్ర పరిణామాలు

ఇరాన్ తన యురేనియం శుద్ధి కార్యక్రమాలను తక్షణమే నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. టెహ్రాన్ మరోసారి అణ్వాయుధ కార్యక్రమాల దిశగా అడుగులు వేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని, దాడులు చేయడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ మద్దతు ఉన్న సాయుధ ముఠాల ఆర్థిక వనరులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేసిన ప్రస్తుత తరుణంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇటీవల ఇజ్రాయెల్ వాయుసేన దక్షిణ లెబనాన్‌లో జరిపిన దాడిలో అల్ సాదిక్ కరెన్సీ ఎక్స్ఛేంజి అధిపతి అబ్దుల్లా బక్రి హతమయ్యారు. ఇరాన్‌కు చెందిన ఖుద్స్ ఫోర్స్ నుంచి హెజ్‌బొల్లాకు నిధులు మళ్లించడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు ఇరాన్‌పై మరింత ఒత్తిడిని పెంచేవిగా ఉన్నాయి.

మరోవైపు, డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో చేసిన ఒక పోస్ట్ కూడా చర్చనీయాంశమైంది. “ఇరాన్, ఇజ్రాయెల్ రెండు దేశాలు కూడా యుద్ధం ఆగాలని సమానంగా కోరుకున్నాయి. ఇరాన్ అణుకేంద్రాలు, అణు సామర్థ్యాలను ధ్వంసం చేయడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఆ తర్వాతే యుద్ధాన్ని ఆపాను” అని ట్రంప్ ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.

**పుతిన్ సాయాన్ని తిరస్కరించా: ట్రంప్**

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కాల్పుల విరమణకు తాను మధ్యవర్తిత్వం వహించి సాయం చేస్తానని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతిపాదించినట్లు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అయితే, ఆ ప్రతిపాదనను తాను సున్నితంగా తిరస్కరించినట్లు తెలిపారు. నెదర్లాండ్స్‌లో త్వరలో ప్రారంభం కానున్న నాటో సదస్సుకు వెళుతున్న సందర్భంగా ‘ఎయిర్‌ఫోర్స్ వన్’ విమానంలో ఆయన జర్నలిస్టులతో ఈ విషయాలను

పంచుకున్నారు. “రష్యాతో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని నేను భావిస్తున్నాను. ఇటీవల పుతిన్ నాకు ఫోన్ చేసి ‘ఇరాన్ యుద్ధం విషయంలో మీకు ఏమైనా సాయం చేయమంటారా?’ అని అడిగారు. ఇరాన్ విషయంలో నాకు మీ సహాయం అవసరం లేదని స్పష్టంగా చెప్పాను. మీ (రష్యా) విషయంలోనే నాకు సహాయం కావాలి” అని పుతిన్‌తో అన్నట్లు ట్రంప్ వివరించారు. నాటో సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో భేటీ అయ్యే అవకాశాలున్నాయని కూడా ట్రంప్ తెలిపారు. ప్రస్తుతం జెలెన్స్కీ ఎన్నడూ లేనంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. గత మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి త్వరలోనే ముగింపు పలికి, ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు కృషి చేస్తానని ట్రంప్ ప్రకటించారు. గత వారంలోనే ఈ యుద్ధంలో సుమారు ఆరు వేల మంది సైనికులు మరణించినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఫేమ్ ఉంటే సరిపోదు

ప్రముఖ నటుడు విజయ్ ఆంటోనీ తన రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. తనకు రాజకీయాలపై పెద్దగా అవగాహన లేదని, ప్రస్తుతానికి ఆ దిశగా ఆలోచనలు లేవని స్పష్టం చేశారు. ఆయన కథానాయకుడిగా నటించిన ‘మార్గన్’ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయ ప్రవేశం గురించి విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ... “నటీనటులు ఏదో ఒక సమయంలో రాజకీయాల్లోకి రావాలన్న నియమమే మీ లేదు. ఒకవేళ ప్రజాసేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి అడుగుపెట్టినా, వారికి ప్రజల నుంచి పూర్తి మద్దతు లభించాలి. అప్పుడే వారు అధికారంలోకి రాగలుగుతారు. నిజం చెప్పాలంటే, నాకు రాజకీయాలపై అంతగా అవగాహన లేదు. కేవలం ఫేమ్ ఉంది కదా అని రాజకీయాల్లోకి ప్రవేశించలేం. ముందుగా ప్రజల సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకోగలగాలి” అని అన్నారు.

ఇదే సమయంలో మాదకద్రవ్యాల కేసులో నటుడు శ్రీకాంత్ అరెస్ట్ కావడం పట్ల కూడా విజయ్ ఆంటోనీ స్పందించారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ వాడకం అనేది కొత్త విషయం కాదని, ఈ సమస్య చాలా కాలంగా ఉందని ఆయన ఆరోపించారు. ఎంతోమంది మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాంత్‌కు సంబంధించిన కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని, ఇందులో నిజానిజాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు.

విజయ్ ఆంటోనీ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ‘మార్గన్’. లియో జాన్‌పాల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాతో విజయ్ మేనల్లుడు అజయ్ ధీషన్ ప్రతినాయకుడిగా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో సముద్రఖని, దీప్షిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి

సమస్యలపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామని లోకేశ్ వెల్లడించారు. “కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబుతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాను. పది నిర్ణయాల్లో ఒక తప్పు జరిగే అవకాశం ఉంటుంది. అలాంటి పొరపాట్లు జరిగినప్పుడు వివిధ స్థాయిల్లోని నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వాటిని సరిదిద్దుకుంటాం” అని ఆయన అన్నారు. గత ఎన్నికలకు ముందు నిర్వహించిన బాబు సూపర్%-%6, బాబు ష్యూరిటీ%-%భవిష్యత్తుకు గ్యారంటీ వంటి కార్యక్రమాలతో పాటు ఎన్నికల అనంతరం చేపట్టిన మన టీడీపీ, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారని ప్రశంసించారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి పనిచేసిన వారిని గుర్తించాలన్నదే తమ పార్టీ విధానమని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక కూడా కేడర్‌ను మరువకుండా చంద్రబాబు, తాను ప్రతి జిల్లాకు వెళ్లినప్పుడల్లా కార్యకర్తలను కలుస్తున్నామని గుర్తుచేశారు.

**జులై 2 నుంచి గడపగడపకు వెళ్లండి**

జులై 2వ తేదీ నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి, గత ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. “బాబు సూపర్%-%6 కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఒకే జీఓతో రూ.8,745 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ నిర్దేశిత సమయానికే తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలుచేశాం” అని తెలిపారు.

మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని, పెద్దఎత్తున పరిశ్రమలను ఆకర్షించడం ద్వారా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తున్నామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా వృద్ధులకు రూ.4,000 పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయబోతున్నామని లోకేశ్ ప్రకటించారు.

**అహంకారం వీడండి, ఓర్పుతో ప్రజల్లోకి వెళ్లండి**

ప్రజలు అహంకారాన్ని, ఇగోలను ఏమాత్రం హర్షించరని లోకేశ్ పార్టీ శ్రేణులకు హితవు పలికారు. “గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే వారి సంఖ్య 151 నుంచి 11కి పడిపోయింది. ఏ నాయకుడైనా తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుంది. ప్రజల్లోకి వెళ్లి ఓర్పు, సహనంతో వారు చెప్పే సమస్యలను వింటూ వాటి పరిష్కారానికి కృషిచేయండి” అని సూచించారు. గత ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా నిలిపివేసిన ఉపాధి హామీ, నీరు%-%చెట్టు పథకాల బిల్లులను 90 శాతం వరకు క్లియర్ చేశామని, మిగిలిన బిల్లులను కూడా జులైలోగా అందజేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల వంటి సమస్యలుంటే మంగళగిరిలోని కేంద్ర కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవచ్చని భరోసా ఇచ్చారు.

**రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి**

గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి దివాలా తీయించిందని లోకేశ్ విమర్శించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలా సహకరిస్తూ రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తున్నారని అన్నారు. అమరావతి, విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్ వంటి అన్ని కీలక అంశాలపై ప్రధాని సానుకూలంగా ఉన్నారని తెలిపారు.

### సింగయ్య మృతి కేసు...

## క్వాష్ పిటిషన్ వేసిన జగన్

- మొదటి పేజీ తరువాయి

చక్రాల కింద్ర పడి సింగయ్య అనే వ్యక్తి దుర్మరణం చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ ఘటనకు సంబంధించి జగన్ తో పాటు, కారు డ్రైవర్, పలువురు వైసీపీ నేతలపై కేసు నమోదయింది. ఈ కేసులో జగన్ ఏ2గా ఉన్నారు. ఇప్పటికే కారు డ్రైవర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. జగన్ బుల్లెట్ ప్రూఫ్ కారును కూడా సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో జగన్ తో పాటు కేసులోని ఇతర నిందితులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. పిటిషన్ ను స్వీకరించిన హైకోర్టు... రేపు విచారణ జరుపుతామని తెలిపింది.

## చంద్రబాబు, లోకేశ్ లను తొక్కిపెట్టి నార తీయాలి కదా?

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు” అని రోజా పేర్కొన్నారు. ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు ఓడించలేదని, ఈవీఎంలలో జరిగిన గోల్‌మాల్ ద్వారానే ఆయన ఓటమిపాలయ్యారని ఆమె ఆరోపించారు. “అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని కూటమి నేతలు గుర్తుంచుకోవాలి. ఈవీఎంలతో గెలిచామన్న అహంకారం వారి మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది” అని రోజా వ్యాఖ్యానించారు. మహిళల అక్రమ రవాణా అంశాన్ని ప్రస్తావిస్తూ... “మహిళల అక్రమ రవాణాపై పవన్ ఎందుకు మాట్లాడటం లేదు? ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా పవన్ కల్యాణ్. మరి ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్ లను తొక్కిపెట్టి నార తీయాలి కదా?” అని ఆయనను ఉద్దేశించి ప్రశ్నించారు. వైఎస్ జగన్ నిర్వహించే సభలకు ప్రజలు పెద్దఎత్తున తరలిరాకుండా అడ్డుకోవాలనేది ప్రభుత్వ కుట్రలో భాగమేనని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, త్వరలోనే వారి ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందని రోజా అభిప్రాయపడ్డారు.

## మాకు ఇండియా ఫస్ట్... కొందరికి మోదీ ఫస్ట్

- మొదటి పేజీ తరువాయి

అయితే దీనికి మరింత మద్దతు అవసరమని థరూర్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని ఇబ్బందికి గురిచేయడమే కాకుండా... పార్టీ హైకమాండ్ కు, థరూర్‌కు మధ్య దూరాన్ని మరింత పెంచాయి. పార్టీ లైన్‌కు అనుగుణంగా థరూర్ మాట్లాడకపోవడంపై హైకమాండ్ అసంతృప్తితో ఉంది. మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, “శశిథరూర్ ఇంగ్లిష్ చాలా ధారాళంగా మాట్లాడతారు. నాకు ఇంగ్లిష్ అంత బాగా రాదు. ఆయన భాష చాలా బాగుంటుంది. అందుకే ఆయన్ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా నియమించాం” అని అన్నారు. 26 మంది అమాయకులు మరణించిన పహల్గామ్ దాడి తర్వాత, ప్రతిపక్షాలన్నీ సైన్యానికి అండగా నిలుస్తాయని చెప్పాయని ఖర్గే గుర్తుచేశారు. “దేశం ముందు, పార్టీ తర్వాత అన్నాం. కానీ కొందరు వ్యక్తులు ‘మోదీ ముందు, దేశం తర్వాత’ అని భావిస్తున్నారు. మేమేం చేయగలం?” అని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు ఓ కార్యక్రమంలో థరూర్ మాట్లాడుతూ, తాను రాసిన వ్యాసాన్ని తాను బీజేపీలో చేరడానికి చేస్తున్న ప్రయత్నంగా చూడరాదని, అది జాతీయ ఐక్యత, దేశ ప్రయోజనాలు, భారతదేశానికి అండగా నిలవడమనే ఉద్దేశంతో చేసిందని స్పష్టం చేశారు.

### లిక్కర్ స్కామ్ విచారణకు డుమ్మా

## కొట్టిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

- మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే, మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం ఈరోజు తమ ఎదుట హాజరు కావాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు అందజేశారు. అయితే, వ్యక్తిగత కారణాలతో ఆయన ఈరోజు విచారణకు రాలేదని సమాచారం. విచారణకు హాజరయ్యేందుకు తనకు మూడు రోజుల సమయం కావాలని మోహిత్ రెడ్డి సిట్ అధికారులను కోరినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఆయన ఏ-39వ నిందితుడిగా ఉన్నారు. మరోవైపు, ఈ కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు మోహిత్ రెడ్డి ఇప్పటికే విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు న్యాయస్థానం విచారణ చేపట్టనుంది. ఈ మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు, ఆయన బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వెంకటేశ్ నాయుడును సిట్ అధికారులు ఇప్పటికే అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఈ కేసులో తండ్రీకొడుకుల పాత్ర ఉందని సిట్ అధికారులు తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొంటూ కోర్టుకు నివేదిక సమర్పించారు. గత శుక్రవారమే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు.

## భారత్‌తో చర్చలకు సిద్ధం

- మొదటి పేజీ తరువాయి

అర్థవం తమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్మూకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై సౌదీ యువరాజు ఎంబీఎస్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్‌లో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను షరీఫ్ ప్రస్తావించారని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినట్లు సమాచారం. గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది.

పాకిస్థాన్‌తో చర్చల అంశంపై స్పందించిన భారత్, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయే వరకు ఎలాంటి చర్చలు ఉండవని తేల్చి చెప్పింది. ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో కొనసాగడం అసాధ్యమని, నీరు, రక్తం కలిసి ప్రవహించలేవనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలని భారత్ గట్టిగా హెచ్చరించింది.

# డిడిఆర్ ఎఫ్ ఓ గా సింహాచలం..



**కురుపాం/పార్వతీపురం,పెన్ పవర్, జూన్ 25 :** జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారిగా పి. సింహాచలం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో విపత్తులు, వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న నాలుగు అగ్నిమాపక కేంద్రాల పరిస్థితి, సిబ్బంది, మౌలిక సదుపాయాలను గూర్చి ఆరా తీశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి



జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జూన్ 25 :** జిల్లాలోని మహిళల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మత్స్య సంపద ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఆర్జించవచ్చని, ఇందుకు పీఎం మత్స్య సంపద యోజన కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ మత్స్యశక్తి, జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్, గిరి బజార్ నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ మత్స్య శక్తి ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు సహాయం అందించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచి, సమాజంలో సమాన భాగస్వాములుగా చేయడానికి ఉద్దేశించిన ఒక సమగ్ర కార్యక్రమమని వివరించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మత్స్య సంపద ద్వారా ప్రస్తుతం రూ. 479 కోట్లుగా ఉన్న జీడీపీని రూ. 600 కోట్లకు పెరగాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మన్యం ప్రాంతం ఆశావాహ జిల్లా అని, ఇక్కడ కేంద్ర ప్రభుత్వం నిధులు ఎక్కువగా విడుదల అయ్యే అవకాశం ఉందని, ధర్తీ అభా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ( డిఎ జుగా ) కింద గుర్తించిన 165 గిరిజన గ్రామాల నుంచి ప్రతిపాదనలు వెళ్లాలని అన్నారు. ఈ పథకం కింద 90 శాతం వరకు సబ్సిడీ పొందవచ్చని అన్నారు. ఈ నెల 30లోగా ప్రతిపాదనలు తమకు సమర్పించాలని కోరారు. మత్స్య సంపద పెరిగేలా అవసరమైన ట్యాంకులను గుర్తించి, కనీసం 100 ఫిష్ పాండ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతీ పాండ్ లో కనీసం లక్ష ఫ్లింగరింగ్ చేప పిల్లలు ఉత్పత్తి కావాలని, జిల్లావ్యాప్తంగా 1 కోటి చేప పిల్లలు దిగుబడి రావాలని కలెక్టర్ ఉద్బోధించారు. ఫిష్ పాండ్స్ నిర్వహణను స్వయం సహాయక బృందాలకే అప్పగించాలని చెప్పారు.

జిల్లాలో ఏర్పాటు కాబోతున్న జీడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహణకు అవసరమైన అన్ని అనుమతులు సిద్ధం కావాలని ఐటీడిఎ పీఓను కలెక్టర్ ఆదేశించారు. యూనిట్ నిర్వహణలో భాగంగా సిబ్బందికి శిక్షణ తప్పనిసరని సూచించారు. స్వయంగా వీడీవీకె నిర్వహించుకునేంత వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. నాణ్యమైన జీడిపప్పును విక్రయించాలని, ఆకర్షణీయమైన ప్యాకింగ్ ఉండాలని అన్నారు. బ్యాచ్ నెం, తయారీ తేదీ, బార్ కోడ్, ధర తదితర వివరాలు ప్యాకింగ్ పై ఉండాలని స్పష్టం చేశారు. గ్రేడింగ్ అయిన తదుపరి వచ్చే జీడిపప్పును కూడా ఇతర ఆహార పదార్థాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. జీడిపప్పు అక్రమ రవాణా కాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు.

గిరి బజారు వాహనాలను అప్పగించ నున్నామని, వాటితో గిరిజన ప్రాంతాల్లో సరుకులను విక్రయించవచ్చని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ప్రతి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే లక్ష్యమని, ఆ దిశగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, ఏపీఓ ఎ.మురళీధర్, డిఆర్డిఎ పీడీ ఎం.సుధారాణి, పార్వతీపురం మత్స్యకార అధికారి శ్రీదేవి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎస్.మన్మధరావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, ఎల్డిఎం ఎన్.విజయ్ స్వరూప్, నాబార్డ్ ఏజీఎం దినేష్, కెవికె శాస్త్రవేత్త డా.శ్రీనివాస్ రాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సమగ్ర ప్రణాళికలు

విపత్తులను ఎదుర్కొనేందుకు సమగ్ర ప్రణాళి కలు రూపొందించాలి.

జిల్లా అధికారులతో సమావేశమైన జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రతినిధులు ముందుగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తో భేటీ, అంతర్ జిల్లాల సహకారం, ఇతర అంశాలపై చర్చ






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూన్ 25 :** ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సమగ్ర ప్రణాళి కలు రూపొందించాలని, భవిష్యత్తు అవసరాల ను, ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పాత వాటిని నవీకరించాలని జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్.డి.ఎం.ఎ.) ప్రతినిధులు నావల్ ప్రకాశ్, అభిషేక్ బిశ్వాస్, అభినవ్ వాలియా పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితుల అధ్యయనం కొరకు, అధికారులతో సంప్రదింపులు చేసేందుకు బుధవారం జిల్లాకు విచ్చేసిన వారు ముందుగా జిల్లా కలెక్టర్ ను తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా సమగ్ర ప్రణాళికలు, విప త్తుల నిర్వహణలో అంతర్ జిల్లాల సహకారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. విపత్తుల నిర్వహణలో జపాన్ అనుస రించిన సాండియా ఫ్రేమ్ వర్క్, ప్రధానమంత్రి రూపొందించిన పది సూత్రాల అజెండా, డిజా స్టర్ రిస్క్ మేనేజ్మెంట్ లో అనుసరించా ల్సిన విధానాలపై సమీక్షించారు. ఈ క్రమంలో ఎన్.డి.ఎం.ఎ. రూపొందించిన పీపీటీని ప్రజెంట్ చేశారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ రూపొందించిన నిబంధనలను సూక్ష్మంగా వివరించారు. జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాశ్ పలు అంశాలపై అధికారులకు దిశాని ర్దేశం చేశారు. జిల్లా ప్రణాళికలను ఆధునికీకరిం చాలని సూచించారు. విపత్తుల నిర్వహణలో సాచేత్ యాప్, ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ వ్యవస్థలను వినియోగించుకోవాలని చెప్పారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అంతర్ జిల్లా లు పరస్పర సహకరించుకోవాలని హితవు పలికారు. ఎన్.డి.ఆర్.ఎఫ్,ఎస్టీఆర్ఎఫ్, క్షేత్రస్థా యి అధికారులు సమన్వయంతో వ్యవహరించా లని సూచించారు. ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను సందర్శించాలని, భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళికలు తయారు చేసుకోవాలని పేర్కొన్నారుస. ప్రకృతి విపత్తుల పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, విరివిగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించా రు. వినూత్న రీతిలో మాస్ క్యాంపెయిన్ కార్యక్ర మాలను చేపట్టాలని, ప్రధాన మంత్రి రూపొందిం చిన పది సూత్రాలపై అవగాహన కల్పించాలని, వాటిని ప్రతి కార్యాలయం నోటీస్ బోర్డులో ఉంచాలన్నారు. అలాగే ప్రతి కార్యాలయం వద్ద ప్రాథమిక ఎమెర్జెన్సీ కిట్ ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సాచేత్ యాప్ ను వినియోగించటం ద్వారా ప్రమాద హెచ్చరికలను మెసేజ్ల రూపంలో పొందవ చ్చన్నారు. పరిశ్రమ లు, కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే సమ యంలో అన్ని రకాల నిబంధనలు పాటించాల ని, లేనట్లయితే భవిష్యత్తులో విపత్తులను ఎదు ర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో ఉండే ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్డీఆర్ఎఫ్ బెటాలియన్ల సంఖ్యను పెంచుకునేందుకు ప్రణా ళికలు రూపొందించుకోవాలని చెప్పారు. దేశం లోనే మొదటగా జాతీయ సైక్లోన్ మిటిగేషన్ కేంద్రాన్ని ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో నెలకొల్పా రని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విశాఖ లాంటి ప్రాంతంలో అన్ని రకాల విపత్తులు సంభవించడానికి ఆస్కారం ఉందికావున, అన్ని రకాలుగా ప్రణాళికులు రూపొందించుకొని సన్నద్ధంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఎస్.డి.ఎం.ఎ. ప్రతినిధి సీహె చ్ పీటర్, డీపీఎం రాము, సివిల్ డిఫెన్స్ అధికా రి మధుసూదన్ రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్. ఎఫ్. ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ తో వాసుపల్లి భేటీ

- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై చర్చ
- ప్రజల పక్షాన పోరాటం చేయాలని జగన్ పిలుపు
- పోరాటాల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నట్లు వాసుపల్లి వెల్లడి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 25 :** కూటమి అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు చేయ కుండా యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాలను చంద్ర బాబు అండ్కో మోసం చేసిందని విశాఖ వైసిపి నాయకులు,విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నా రు.తాడేపల్లి గూడెంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వాసు పల్లి గణేష్ కుమార్ కలిసారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతి రేక విధానాల పై చర్చించారు.అనంతరం వాసు పల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్ర అభివృద్ధి వెనుకబ డిందని చెప్పారు.అన్ని వర్గాల ప్రజలు ప్రభు త్వం ఎవరిని తీరుపై అసంతృప్తితో ఉన్నారని వెల్లడించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లు అమలు చేయాలని అడిగితే రాష్ట్ర ప్రభు త్వం ఇబ్బందుల్లో ఉందంటూ దాటవేత ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు.తల్లికి వంద నం మొదటి ఏడాది ఎగ్గొట్టి రెండో ఏడాది రూ.2 వేలు కోత విధించి అరకొరగా వేసిందన్నారు.

19 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇస్తానని ఈ రోజుకు కూడా ఆ పథకం గురించి మాట్లాడటం లేదని అన్నారు. ఉచిత బస్సు, రైతులకు రూ.20 వేలు ఆర్థిక సాయం, ప్రధానంగా యువతకు నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాల కల్పన ఇవన్నీ చేస్తామని చెబితే ప్రజలు నమ్మి ఓట్లేశారని తెలిపారు.

వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశారని గుర్తు చేశారు. మేనిఫె స్టోలో 99శాతం హామీలు అమలు చేసిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ అని కొనియాడారు.

కరోనా సమయంలో కూడా ప్రజలకు అండగా నిలిచారని వివరించారు. లక్షలాది ఉద్యోగాలు ఇచ్చారని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించారని వెల్లడించారు.కానీ కూట మి ఏడాది పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు రోడ్డెక్కి ఆందోళనకు దిగుతున్నారని ఆరోపిం చారు.విశాఖలో వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికే దక్షిణ నియోజక వర్గంలో పార్టీ తరఫునుంచి ప్రజల పక్షాన పార్టీ పిలుపుమేరకు పోరాటం చేస్తున్నట్లు వెల్లడించా రు.

## కొత్తగా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగేలా కృషి

- పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెంచాలి
- భీమిలి ఎమ్మెల్యే గంటా



**బిమిలి, పెన్ పవర్, జూన్ 25 :** నియోజకవర్గంలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగేలా కృషి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో బుధవారం ఏపీఐఐసీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఐటీ సహా వివిధ పరిశ్రమల కోసం మధురవాడ, ఆనందపురం తదితర ప్రాంతాల్లో సేకరిస్తున్న భూముల వివరాలను వారు తెలియజేశారు. ఇప్పటికే కేటాయించిన భూముల్లో ప్రతిపాదిత పరిశ్రమల స్థాపన.. వాటిలో కల్పించిన ఉద్యోగాలు వంటి అంశాలు ప్రస్తావించారు. భూములు తీసుకున్న ప్పటికీ ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయని పారిశ్రామికవేత్తలకు నోటీసులు ఇవ్వడం ద్వారా వాటిని స్థాపించేలా చేయాలని, లేని పక్షంలో పరిశ్రమలను పెట్టడానికి ఆసక్తిగా ఉన్న వారికి నిబంధనల ప్రకారం కేటాయించే అవకాశాలను పరిశీలించాలన్నారు . అదేవిధం గా పారిశ్రామిక జోన్ లలో రోడ్లు.. విద్యుత్.. నీటి సరఫరా.. తదితర మౌలిక సదుపాయాలు కల్పన గురించి చర్చించారు. ఏపీఈపీడీసీఎల్, ఆర్టీసీ, బి.ఎస్. ఎన్.ఎల్., జీవీఎంసీ తదితర సంస్థలకు భూ కేటాయింపుల గురించి వివరించారు. భూ సేకరణ, భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు వల్ల ఉపాధి కల్పన వివరాలతో నివేదిక అందించాలని గంటా సూచించారు. సమీక్షలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.సింహాచలం, డిప్యూటీ జోనల్ మేనేజర్ హరిధర్, మేనేజర్ లోహిత్ కుమార్ పాల్గొన్నారు.

## కొత్త సీసాలో పాతసారా అన్న చందంగా ఉంది


**కూటమి సర్కారు నిర్ణయాలు**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ**



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 25: –** కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా కూటమి సర్కారు నిర్ణయాలు తయారయ్యాయని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ లు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ గిరిజనులకు నష్టం కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి గత వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే దానిని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించే ప్రాంతాల ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించిన విషయం పాఠకులకు విధితమే అన్నారు. ఆ రోజులలో వామపక్ష పార్టీల సహా ప్రతిపక్షంగా ఉన్న తెదేపా తదితర పార్టీలు బాధిత గ్రామాల ప్రజల పక్షాన నిలిచి పోరాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి రావడంతో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం నిలిచిపోతుందని తమ గ్రామాల్లో సురక్షితంగా ఉంటాయని భావించిన బాధితులకు కూటమి సర్కారు తీసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ పొడిగింపు నిర్ణయం పుండు మీద కారం చల్లిన చందంగా తయారైందని, ప్రతిపక్షంలో ఉండగా ఒక విధంగానే అధికారంలోకి వచ్చాక మరో విధంగాను నిర్ణయాలు చేస్తున్న పార్టీలతో ప్రజలకు తలనొప్పులు తయారవుతున్నాయని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా గ్రామాలకు గ్రామాలే కనుమరుగు అయ్యే ప్రమాదం లేకపోలేదని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హైడ్రో పవర ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా మండలంలోని ఎర్ర బొమ్మల పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలు కనుమరుగయ్యే ప్రమాదం లేకపోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతం కంటే ఎక్కువగా ప్రభావం చూపేలా ఈ ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు.

## జీవీఎంసీ కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్ బిఎన్ పాత్రుడు



**గాజువాక: పెన్ పవర్, జూన్ 25:** జీవీఎంసీ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కేతన్ గార్గ్ ను 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వార్డులో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులను కమిషనర్ కు వివరించారు.పెండింగ్ పనుల వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వలస వచ్చిన వారు,పేదలు ఎక్కువగా తమ వార్డులో ఉన్నారని,ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల్లో అనేక సమస్యలు పరిష్కరించాల్సి ఉందని చెప్పారు.మెట్ల మార్గాల పునరుద్ధరణ,కాలువలు,రోడ్ల పనుల వివరాలను ఆయనకు తెలియజేసారు.వార్డు పర్యటనకు రావాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ పాత్రుడు తెలిపారు.

## కొత్త సీసాలో పాతసారా అన్న చందంగా ఉంది

కూటమి సర్కారు నిర్ణయాలువిశాఖ జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జీవీఎంసీ కమిషనర్


**విశాఖ దక్షిణం, పెన్ పవర్ జూన్ 25 :** విశాఖపట్నం జిల్లా న్యాయమూర్తి చిన్నమశెట్టి రాజును మర్యాదపూర్వకంగా బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖపట్నం జిల్లా న్యాయమూర్తి కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో కలిసి పూల మొక్కను అందించా రు.ఈ సందర్భంగా మహా విశాఖ నగర పాలక సంస్థకు సంబంధించి న్యాయపరమైన అంశా లను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి ని కమిషనర్ కోరారు. చేస్తున్న పార్టీలతో ప్రజలకు తలనొప్పులు తయారవుతున్నాయని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా గ్రామాలకు గ్రామాలే కనుమరుగు అయ్యే ప్రమాదం లేకపోలేదని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హైడ్రో పవర ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా మండలంలోని ఎర్ర బొమ్మల పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలు కనుమరుగయ్యే ప్రమాదం



లేకపోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతం కంటే ఎక్కువగా ప్రభావం చూపేలా ఈ ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు.

# ప్రభుత్వ అనుమతితోనే రిసార్ట్స్ నిర్మాణం.





వైసిపి నేత పాంగి చిన్నారావు.

**అరకులోయ పెన్ పవర్ 25** :ప్రభుత్వ అనుమతితోనే హెూటల్ (రిసార్ట్స్) నిర్మాణం పనులు చేపడుతున్నానని వైసీపీ నేత పాంగి చిన్నారావ్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ మండల కేంద్రం ప్రధాన రహదారి, ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ఐటిడిఏ పర్యాటక కాటేజీలు ఆనుకొని పాంగి చిన్నారావు నూతనంగా నిర్మిస్తున్న హెూటల్ (రిసార్ట్స్) నిర్మాణం తాను కొనుగోలు చేసిన సొంత జిరాయితి పట్టా భూమి పరిధిలోనే (హెూటల్) రిసార్ట్స్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు రెవెన్యూ శాఖ, పంచాయతీ అధికారులు స్పష్టంగా నిర్ధారించారని, ప్రభుత్వ భూమి, గడ్డ పోరంబోకు భూమి కబ్జా చేశారని, ఆక్రమించుకున్నారని, నిత్యం వివిధ పత్రికలో ప్రచురిస్తున్న వార్తలు వాస్తవం కాదని పాంగి చిన్నారావు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.చిన్నారావు మాట్లాడుతూ నా మీద కక్షపూరితంగా వ్యక్తిగతంగా రాజకీయంగా బురదజల్లే ఆరోపణలతో తప్పుడు రాతలతో పత్రికలలో ప్రచురిస్తూ నా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆయన తెలిపారు. నేను కొనుగోలు చేసిన సొంత భూమిలోనే బ్యాంకు లోను ఆశిస్తూ హెూటల్ నిర్మిస్తున్నానని, నా జిరాయితీ పట్టా భూమిలోనే రెవెన్యూ శాఖ ల్యాండ్ కన్వెన్షన్ ధ్రువపత్రాలు కలిగి ఉన్నానని, పంచాయితీ అప్రూవల్, పంచాయితీ అనుమతి, రెవిన్యూ సర్వే రిపోర్ట్ కలిగిన జిరాయితి సొంత పట్టా భూమిలోనే (హెూటల్) రిసార్ట్స్ నిర్మాణం పనులు జరుగు తున్నాయినీ, రెవిన్యూ అధికారులు నిర్ధారించి సర్వే ధృవపత్రాలు ఇచ్చి ఉన్నారని వారు తెలిపారు. గిరిజన యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా (హెూటల్) రిసార్ట్స్ నిర్మాణం చేపడుతున్నానని ఆయన స్పష్టం చేశారు. నూతన హెూటల్ ప్రభుత్వ అనుమతి పత్రాలు పొందియున్నగాని కక్షపూరితంగా వ్యక్తిగతంగా రాజకీయంగా అనగతొక్కటానికి వైసీపీ పార్టీ పెద్దలపై నిందలు వేస్తూ తప్పుడు రాతలు వ్రాస్తున్నారని ఆయన తెలిపారు. వివిధ పత్రికల్లో తప్పుడు వార్తలకు స్పందించిన జిల్లా రెవెన్యూ, పంచాయతీ అధికారులు హెూటల్ (రిసార్ట్స్) నిర్మాణం స్థలాన్ని పరిశీలించి పట్టా భూమిలోనే హెూటల్ నిర్మిస్తున్నారని జిల్లా అధికారులు నిర్ధారించారని వారు తెలిపారు. కొంతమంది స్థానికుల ప్రోత్సహంతో వివిధ పత్రికల్లో తప్పుడు వార్తలు ప్రచురిస్తున్నారని,నిజా నిజాలు తెలుసుకొని పత్రికల్లో ప్రచురించాలని, అనుమానాలు ఆరోపణాలు మంచిది కాదని అధికారులను సంప్రదించి వివరణ తీసుకుని పత్రికల్లో వార్తలు ప్రచురించాలని ఆయన సూచించారు. గిరిజన యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా హెూటల్ నిర్మాణం బ్యాంకు లోను పొందటానికి ప్రయత్నిస్తున్నానని. ప్రభుత్వ అనుమతి పత్రాలు, ప్రభుత్వా అనుమతితోనే, నేను కొనుగోలు చేసిన జిరాయితి పట్టా భూమి పరిధిలోనే హెూటల్ (రిసార్ట్స్) నిర్మించుకొంటున్నాని పాంగి చిన్నారావు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో స్పష్టం చేశారు.

## పాడేరు ఐ టి డి ఏ కు పూర్తిస్థాయి ప్రాజెక్ట్ అధికారి నియమించాలి

- మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 25** :-పాడేరు ఐటిడిఏ పూర్తిస్థాయి నియమించాలని మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నాయకులు %బ% పసుపులేటి బాలరాజు కోరారు విలేకరులతో మాట్లా డుతూ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి లాంటి కీలక అధికారిని ఎంతవరకు ప్రభుత్వం నియమించకపోవడం ఆయన తప్పు పట్టారు,, పాడేరుప్రాజెక్ట్ అధికారి అభిషేక్ బదిలీ జరిగి ఎన్ని నెలలు గడుస్తున్నా ఎంతవరకు కొత్త అధికారిని నియమించకపోవడం ఇన్ చార్జ్ తో కాలం గడుపుతున్నారు, దీనివలన కొన్ని శాఖలపై పరివేక్షణ కొరబడుతుందని ముఖ్య అధికారి తో పాటు ఇతర అధికారులు శాశ్వత ప్రాతిపదకాన నియామకాలు జరిగితే కార్యక్రమాలు సకాలంలో జరుగుతాయనిప్రజలకు నమ్మకం కలుగుతుంది జవాబుదారీతనంతో పనిచేస్తారు ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. వెంటనే పూర్తిస్థాయి పీవోను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు

## టిడిపి పార్టీ ఎన్నికల పరిశీలకులుగా సుబ్బారావు,నాగేశ్వరరావులు





**దుంబ్రిగుడ, పెన్ పవర్,జూన్ 25:-** సంస్థాగత ఎన్నికల సందర్భంగా మండలం నుంచి సీనియర్ నాయకులు అయిన మండల పార్టీ అధ్యక్షుడు తుడుము సుబ్బారావును పాడేరు నియోజకవర్గం జి కె వీధి మండల పరిశీలకుడుగా అలాగే అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావును పాడేరు మండల పరిశీలకుడుగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించింది.వారు మాట్లాడుతూ పార్టీ మా పై నమ్మకం తో ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీ అధినేత చంద్రబాబుకి మా హృదయపూర్వక కృతజ్ఞత తెలుపుతున్నామన్నారు. మా ఈ బాధ్యత ను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు.తెలుగుదేశం పార్టీ యొక్క సిద్ధాంతాలు,మార్గదర్శకాలు ప్రకారమే ముందుకు వెళ్తామని,కార్యకర్తలను సమన్వయ పరిచి పార్టీని మరింత బలోపేతం చేయుటకు కృషి చేస్తామని అన్నారు.

## ప్రజలకు తాగునీటి సరఫరాను సకాలంలో సంతృప్తి స్థాయిలో అందించాలని

- అనకాపల్లి నీటి సరఫరా పైప్ లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జూన్ 25** : అనకాపల్లి జోన్ లో చేపట్టిన ప్రధాన నీటి సరఫ రా పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సరఫరాను సకాలంలో సం తృప్తి స్థాయిలో అందించాలని జీవీఎంసీ కమి షనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించా రు. బుధవారం ఆయన అనకాపల్లి జోన్, తుం పాల గ్రామంలో జీవీఎంసీ నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్స్ ను పరిశీలించారు. కమిషనర్ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న అనకాపల్లి ప్రధాన నీటి సరఫరా పైపులైన్ పనులు పై సమీక్షించి, ఇప్పటికే పనులు చాలా ఆలస్యం అయ్యాయని, ఆయా పైప్ లైన్ పనులు సెప్టెంబర్ 2025 నాటికి పూర్తి అయ్యే లా గుత్తేదారులను ఆదేశించి తగిన చర్యలు చేపట్టాలని జీవీఎంసీ నీటి సరఫరా పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్ రవిని ఆదేశించారు.నీటి సరఫరా క్లోరిన్ ను పరిశీలించారు. నేటి సర ఫరా సమయంలో నీటి నాణ్యతలో టర్బిడిటీ స్థాయిలను క్రమం తప్పకుండా పరిశీలించాల న్నారు. హెడ్ వాటర్ వర్క్స్ లో ఎంతమంది ఉద్యోగులు, అధికారులు విధులు నిర్వహిస్తు న్నారని ఆరా తీసారు . తాగునీటి సరఫరా లో నిత్యం ప్రజలకు అందించే తాగునీటి నాణ్యతా పరీక్షలు ఏ సమయంలో చేపడుతున్నారని వార్డు ఎమినిటీస్ కార్యదర్శులను ఆరా తీస్తూ, వార్డులలో పర్యటిస్తూ నిత్యం ఉదయం సమయంలో ప్రజలకు అందిస్తున్న తాగునీరు నాణ్యత పరీక్షలు జరపాలని,రాత్రి సమయంలో వీధి దీపాలను పరిశీలించి అన్ని వీధిలోను వీధి దీపాలు వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు విధులు నిర్వహించేలా తగిన చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ కు కమిషనర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జోనల్ కమీషనరు బి.వి.రమ ణ, కార్యనిర్వాహక ఇంజినీరులు, ఏడుకొం డలు, శేఖర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు గోపాలక్రిష్ణ, వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా వచ్చిన మీరైనా... కబ్జాలపై దృష్టి పెట్టండి...!

- కబ్జాకు గురైన చెరువులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాలను రక్షించాలి
- పక్షపాతం లేకుండా ఆక్రమణలు తొలగించాలి
- చెరువుల్లో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు, రెవెన్యూ సిబ్బంది భవనాలను తొలగించాలి
- రాజకీయ పలుకు బడికి లొంగకుండా కబ్జాదారులు ఏ పార్టీ వారైనా సరే కబ్జాలు తొలగించాలిలి
- చెరువులను, ప్రభుత్వ స్థలాలను సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలి
- పార్వతీపురం తహసిల్దారును కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం /పార్వతీపురం:పెన్ పవర్,జూన్ - 25,** కొత్తగా వచ్చిన మీరైనా... పార్వతీపురంలో జరిగిన కబ్జాలపై దృష్టి సారించాలని కొత్తగా వచ్చిన పార్వతీపురం తాసిల్దార్ ఎం. సురేష్ ను భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధి మేడిశెట్టి బాలు తదితరులు పార్వతీపురం నూతన తహసిల్దార్ ఎం. సురేష్ ను కలిసి పార్వతీపురం పట్టణం, మండలంలో జరిగిన చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్షలకు తావివ్వకుండా ఏ పార్టీ వారైనా ఎంతటి వారివైనా కబ్జాలు తొలగించాలన్నారు. చెరువులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయన్నారు. వాటిల్లో కొంతమంది అక్రమార్కులు పక్కా భవనాలు కూడా నిర్మించారన్నారు. బిళ్ళబంధ, దేవుడిబంధ, నెల్లిచెరువు, లక్ష్మ నాయుడు చెరువు, కోదువానిబంధ, లంకెల చెరువు, వరహాల గెడ్డ, సంఘం నాయుడు చెరువు, రాయబంధ, తమ్మి నాయుడు చెరువు, బోటువాని చెరువు, పాత్రుడు గారి కోనేరు, కొత్తచెరువు, గోప సాగరం తదితర చెరువులు దాదాపు ఆక్రమణకు గురయ్యాయన్నారు. వీటితోపాటు పట్టణంతో పాటు నలదిక్కులా ఉన్న ప్రభుత్వ స్థలాలు కూడా కబ్జాకు గురయ్యాయన్నారు. కాబట్టి వాటికి సర్వే చేయించి ఆక్రమణలను తొలగించాలన్నారు. రాజకీయ పలుకుబడికి లొంగిపోకుండా కబ్జాలను తొలగించాలన్నారు. పక్షపాత ధోరణి లేకుండా అందరి ఆక్రమణలను తొలగించాలన్నారు. ముందు చెరువుల్లో నిర్మితమైనట్లు ఆరోపణలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, రెవెన్యూ సిబ్బంది భవనాలు తొలగించాలన్నారు. కళ్ళ ముందే ఆక్రమణలు జరుగుతున్న పట్టీ పట్టనట్లు వ్యవహరించే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. చిత్తశుద్ధితో రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పార్వతీపురంలోని చెరువులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాలను రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగాలి

- జిల్లావ్యాప్తంగా ఎన్రోల్ మెంట్ డ్రైవ్ చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జూన్ 25 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరగాలని, గురువారం జిల్లావ్యాప్తంగా ఎన్రోల్ మెంట్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. డిజిటల్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, వీఆర్ఓలు, ఉపాధ్యాయులు ఎన్రోల్ మెంట్ డ్రైవ్ లో పాల్గొనాలని అన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 4,132 మంది 1వ తరగతి విద్యార్థులు తక్కువగా ఉన్నారని, అవన్నీ ఈ డ్రైవ్ ద్వారా భర్తీ కావాలని తేల్చిచెప్పారు. ఇప్పటికే పాఠశాలల్లో చేరి ఆన్ లైన్ నమోదు కాని వివరాలను రానున్న రెండు రోజుల్లో పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఇందుకు తల్లితండ్రులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని, డ్రాప్ అవుట్ విద్యార్థులను కూడా బడిలో చేర్పించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తల్లికి వందనం కార్యక్రమంపై విద్యా శాఖాధికారులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో పాటు అన్ని వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. అలాగే ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, షూస్, నోట్ బుక్స్ వంటి కిట్లతో పాటు తల్లికి వందనం, మధ్యాహ్న భోజన పథకం వంటివి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఇటువంటి తరుణంలో ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో అడ్మిషన్లు పెరగాలని, ఆ దిశగా తల్లితండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ( పెన్ ) కేటాయించాలని, ఆ నెంబరు ఉంటేనే విద్యార్థి రిజిస్టర్ అయినట్లవుతుందని తెలిపారు. తద్వారా తల్లికి వందనం వర్తిస్తుందని, ఇందుకు అవసరమైన ధ్రువపత్రాలు పొందాలని, లేనియెడల వాటికి దరఖాస్తు చేయించి పెన్ పొందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితిల్లో జూలై 1వ తేదీ నాటికి ఈ ప్రక్రియ పూర్తికావాలని అన్నారు.

ఈ నెల 26వ తేదీన నిషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని గురువారం జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంతోపాటు మండలాల్లో మునిసిపాలిటీ పరిధిలో భారీ ఎత్తున నిర్వహించాలని అన్నారు. యువత, మహిళలు, ప్రజలు, కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. మాదక ద్రవ్యాలు, మత్తు మందుల జోలికి యువత వెళ్లకుండా విస్తృత అవగాహన కల్పించడంలో భాగంగా చేపట్టడం జరుగుతోందని ఆయన వివరించారు. ప్రతి మండల, మునిసిపల్ పరిధిలో సాయంత్రం 4 గం.ల నుంచి నిషా ముక్త్ భారత్ ర్యాలీని నిర్వహించాలని అన్నారు. ర్యాలీ అనంతరం మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ్ కుమార్, నోడల్ అధికారి డి.మంజులవాణి, ఐసీడిఎస్ పీడీ డా. టి.కనకదుర్గ, ఎంఈఓలు, కళాశాలల ప్రిన్సిపాల్స్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హుకుంపేట మండల కేంద్రంలో డస్ట్ బిన్లు పంపిణీ చేసిన పంచాయతీ అధికారులు.




**హుకుంపేట పెన్ పవర్ జూన్ 25** హుకుంపేట. మండల కేంద్రంలో ఈ రోజు పంచాయతీ అధికారులు. దుకాణాల. వద్ద డస్ట్ బిన్. లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ. వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వెయ్యరాదు. అని తమకు ఇచ్చిన డస్ట్ బిన్ లో వేస్తే ప్రతి రోజూ ఉదయం చెత్తను పారిశుధ్య కార్మికులు. సేకరించి. తడి చెత్త పొడి చెత్త షెడ్డు వేస్తారు. అని తెలిపారు తద్వారా. గ్రామంలో. వ్యర్థాల సమస్యను పరిష్కరించ వచ్చును అని ఆయన పేర్కొన్నారు.

## చోరీ కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విశాఖపట్నం, జూన్ 25 :** మాధవధార సచివాలయంలో పనిచేస్తున్న కమల కుమారి అని మహిళా బంధువుల శుభకార్యముల నిమిత్తం విజయవాడ వెళ్లి వస్తుండగా తన బ్యాగులోని బంగారు నగలు 50,000 -/- రూపాయల నగదు చోరీ అయినట్టు ద్వారక నగర్ పోలీసులకి ఫిర్యాదు చేశారు. వెంటనే ఏసీబీ లక్ష్మణరావు ఆదేశాల మేరకు క్రైమ్ సీఐ చక్రధర్ రావు ఆధ్వర్యంలో ఎస్సై అప్పలరాజు రంగంలోకి దిగి మద్దిలపాలెం బస్సులో పని చేస్తున్న ఇద్దరు వ్యక్తుల ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం రుజువైనందుకు అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. కేసును సేదించిన ఎస్సై అప్పలరాజు ను, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ కానిస్టేబుల్ హరిప్రసాద్, జగత్ కిరణ్ లను వనతాధికారుల అభినందించారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్ తీర్చాలని ధర్నా




**పద్మనాభం. పెన్ పవర్, జూన్ 25 :**మండలంలోని పలు గ్రామాల్లో పనిచేస్తున్న వీఆర్ఏలకు న్యాయమైన కోర్కెలను తీర్చాలని బుధవారం విశాఖపట్నంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ చేస్తూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పద్మనాభం మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు సాధు తెలిపారు. అడిగిన డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ లేని యడల రాష్ట్ర సంఘం ఆదేశాలు మేరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వం సహకారంగా 2024 - 2025 లలో 10,803 ఎకరాలలో, 4.68 మిలియన్ల విత్తనాలను ఉచితంగా పంపిణీ

● గంజాయి నిర్మూలనపై డీఐజీ గోపీనాథ్ జట్టి స్పష్టమైన ప్రణాళిక

**క్రైమ్ బ్యూరో,పెన్ పవర్,విశాఖపట్నం, జూన్ 25** :విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పత్రికా విలేకర్ల సమావేశం లో గంజాయి సాగు, అక్రమ రవాణా, వినియోగము, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ-అడిక్షన్ మొద లగు అంశముల గురించి వివరించడం జరిగిన ది. అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ: గిరిజనులు గంజాయి సాగు వైపు మళ్లకుండా, వారిని ప్రత్యామ్నాయ పంటల వైపు దారితీసేం దుకు ప్రభుత్వం సహకారంగా 2024 %-% 2025 లలో 10,803 ఎకరాలలో, 4.68 మిలియన్ల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినారు. ఇది వారి జీవనోపాధిని చక్కదిద్దే ప్రక్రియలో ఒక భాగమని పేర్కొన్నారు. ఫలితముగా జిల్లా లో గంజాయి సాగు తగ్గుముఖం పట్టింది. గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించేందుకు డ్రోన్లు వినియోగిస్తున్నామని, ఈ చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని వెల్లడించారు. ఈ నెల 5 వ తారీకున పాడేరు లో జిల్లా స్థాయి అధికారులతో సమా వేశం నిర్వహించి ఈ సంవత్సరం సాగు కాలం లో తీసుకోవాలసిన జాగ్రత్తలు, గంజాయి సాగు నివారణ చర్యలు గురించి అన్నీ భాగస్వామ్య శాఖలతో చర్చించి కార్యాచరణ రూపొందిం చడం జరిగినది. గ్రామ స్థాయి లో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను భాగస్వామ్యం చేసి గ్రామ స్తులతో గంజాయి సాగు నిర్మూలనకు గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చేయాలని ఆదేశించడం అయినది. గంజాయి సాగు నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో అవసరం కనుక గ్రామ స్థాయి లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. గంజాయి సాగు, రవాణా అరికట్టుటకు గ్రామ స్థాయి నుండి సమాచార సేకరణ జరుగుతుంది.గడచిన 2024-2025 వ సంవత్సర కాలము లో గంజాయి అక్రమ రవాణా పై 694 కేసులు నమోదు చేసి 40,063 కిలోల గంజాయి, 18 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 478 వాహనాలను జప్తు చేసి, 1945 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగినది. ఒడిష రాష్ట్ర ఉన్నత అదికారులతో ఎప్పటికప్పుడూ శమావేశాలు నిర్వహించడం జరుగుతుంది.

గంజాయి అక్రమ రవాణా అరికట్టుటకు గాను 26 స్టాటిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, వాటికి సీసీటివి లను అమర్చడం జరిగినది. ఈ చెక్ పోస్ట్ ల వద్ద 183 కేసులు నమోదు చేసి 11047 కిలో ల గంజాయి, 2.1 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 469 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగినది. వీటికి అదనం గా 289 డైనమిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ చెక్ పోస్ట్ ల వద్ద 237 కేసులు నమోదు చేసి 21070 కిలో ల గంజాయి, 1.05 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 743 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగినది, అక్రమ గంజాయి రవాణా వ్యాపారం చేసే 8 మంది నేరస్తులకి చెందిన 9,76,84,724 రూపాయల ఆస్తులు స్వాధీనం చేసుకోవడం జరిగినది. గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. 1310 మంది గంజాయి నేరస్తుల కదలికల మీద నిఘా కోసం షీట్స్ తెరవడం జరిగినది. 50 మంది ముద్దాయి ల మీద %ౖణ% చట్టం మరియు 19 మంది ముద్దాయి ల మీద %ూ× చీణూా% చట్టం ప్రయోగించడానికి ప్రతిపాదించడం జరిగినది. తరుచుగా గంజాయి రవాణా కార్యకలాపాలలో పాలుపంచుకొనే 527 మంది నేరస్తులను మరియు గంజాయి తో పాటు ఇతర నేరములలో పాల్గొన్న 348 మంది నేరస్తులను గుర్తించడం జరిగినది. నేర తీవ్రతను బట్టి వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగినది. ఈ ఏడాది 2024-20 25 వ సంవత్సర కాలము లో 23 కేసు లలో 40 మంది ముద్దాయి లకు కోర్టు లు శిక్షలు విధించ డం జరిగినది. వీరిలో 20 మంది ముద్దాయి లకు 10 నుండి 20 సంవత్సరాలు వరకు శిక్ష లు విధించడం జరిగినది.మాదక ద్రవ్యాల వినియో గం వల్ల కలిగే నష్టం గురించి పాఠశాల, కళాశాల లలో విద్యార్థులకు పోస్టర్లు, ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్, సామాజిక మాధ్యమాలు %ు% మీడియా ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం గా నిర్ణయించడం జరిగినది. ఈ ఏడాది కాలములో 10,654 అవగాహనా సదస్సులు నిర్వహించి 3039 విద్యా సంస్థ లను మరియు అన్ని గ్రామాలను భాగస్వామ్యం చేయడం జరిగినది.గంజాయి వినియోగంలో పాలుపంచుకున్నవారిని కేవలం శిక్షించడం కాకుండా, వారి పునరావాసం కోసం పునరావా స కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 51 మంది గంజాయి వినియోగదార్లపై కేసులు నమోదు చేయడమే కాకుండా 161 మంది గంజాయి వినియోగదా ర్లను పునరావాస కేంద్రాలకు చికిత్స నిమిత్తం తరలించడం జరిగినది.గంజాయి కేసులు లలో సమగ్ర దర్యాప్తు కొరకు పోలీస్ అధికార్లకు ఎప్ప టికప్పుడు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. ఫిబ్రవరి నెలలో అనకాపల్లి, విజయనగరం మరియు శ్రీకాకుళం లలో 4 శిక్షణా కార్యక్రమా లు నిర్వహించడం జరిగినది. ఇటీవల దామో దరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యా లయం ఆద్వర్యం లో లీడ్ ఇన్వెస్టిగేటర్స్ కోర్స్ నిర్వహించడం జరిగినది. దీనిద్వారా దర్యాప్తు అధికారులు క్షుణ్ణంగా సాక్ష్యాధారములు సేకరిం చి నిందితులకు కఠిన శిక్షలు పడే విధముగా నైపుణ్యం పెంపొందించడం జరిగినది.పాత కేసుల లో పట్టుబడిన 72,196 కేజీ ల గంజాయి 74.26 కేజీ ల హసిష్ ఆయిల్ ను జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో ధ్వంసం చేయడం జరిగినది. గంజాయి నిర్మూలన ఒక్క పోలీసుల బాధ్యత కాదు, ప్రతి పౌరుడు సహకరించాలి. దీనికోసం సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు సహకారంతో చిట్ట చివరి స్థాయి వరకూ అవగాహన కలిగించడానికి రాబోయే 6 నెలల కాలమునకు ప్రణాళికలు రచించడం జరిగినది. గ్రామ పండుగలలో, తీర్థా లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలలో కూడా గంజాయి నిర్మూలన ఒక భాగం చేయడానికి నిర్ణయించడం జరిగినది. యువతను రక్షించే దుకు, సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు మనందరం కలసి పనిచేయాలి అని డీఐజీ గోపీనాథ్ జట్టి గారు పిలుపునిచ్చారు.




# రహదారి భద్రతకు జిల్లాకు 16 మోటారు సైకిళ్ళు కేటాయింపు

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూన్ 25** :విజయనగరం జిల్లాలో ట్రాఫిక్ రెగ్యులేషను, రహదారి భద్రత కోసం జిల్లాకు క్రొత్తగా 16 మోటారు సైకిళ్ళను రాష్ట్ర డిజిపి కార్యాల యంలోని పి.టి.ఓ. కేటాయించినట్లు, సదరు మోటారు సైకిళ్ళు జిల్లా కేంద్రానికి చేరుకున్నట్లు గా,జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 25న తెలి పారు. జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో పార్కింగు చేసిన నూతన మోటారు సైకిళ్ళను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - రహదారి భద్రత మరియు ట్రాఫిక్ రెగ్యులేషను విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు విజయనగరం జిల్లాకు క్రొత్తగా 16 మోటారు సైకిళ్ళను రాష్ట్ర డిజిపి కార్యాలయం కేటాయించి చిందన్నారు. వీటిలో 15 టివిఎస్ అపాచీ మో టారు సైకిళ్ళు, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిలు కలవన్నారు. ఈ మోటారు సైకిళ్ళకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం, క్రౌడ కంట్రోల్ చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. ఈ మోటారు సైకిళ్ళను జిల్లాలో ట్రాఫిక్ అవాంతరాలు తరుచు ఏర్ప డుతున్న పోలీసు స్టేషన్లకు, రహదారి ప్రమా దాలు తరుచు జరుగుతున్న పోలీసు స్టేషన్లకు కేటాయించనున్నా మన్నారు. ఈ మోటారు సైకిళ్ళను సంబంధిత పోలీసు స్టేషను సిబ్బంది వినియోగించి, ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడిన ప్రాంతాలకు, రహదారి ప్రమాదాలు జరిగిన సం ఘటన స్థలాలకు శీఘ్రంగా చేరుకొని అవకాశం ఉంటుందన్నారు. ఫోర్ వీలర్స్ వెళ్ళలేని మారు మూల ప్రాంతాలకు కూడా ఈ మోటారు సైకిళ్ళ ను వినియోగించి, పోలీసు సిబ్బంది, అధికారు లు చేరుకొనే అవకాశం ఉంటుందన్నారు. ప్రధా న రహదారులు, ట్రాఫిక్ హబ్లలో సత్వర చర్య లు చేపట్టడమే కాకుండా ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత నియమాలపై ప్రజలకు అవా హన కల్పించనున్నామన్నారు. ప్రజలు కూడా తమవంతు సహకారాన్ని పోలీసుశాఖకు అం దించాలని, రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని, రహదారి ప్రమాదాల నియంత్రణలో ప్రజలంతా భాగస్వాములు కావా లని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఆర్ఎస్ఐ (ఎం.టి.ఓ) ఆర్.రమేష్కుమార్,ఆర్ఎస్ఐ (అడ్మిన్) ఎన్.గోపాలనాయుడు మరియు ఇతర పోలీసు అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడు అరెస్ట్



**అనకాపల్లి, పెన్ పవర్,జూన్ 25:**

కశింకోట మండలంలోని కొత్త అచ్చెర్ల గ్రామంలోఈ నెల 16 సాయంత్రం జరిగిన చైన్ స్నాచింగ్ సంఘటనను కశింకోట పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసారు.

ఇంటి ముందు గడ్డి కోస్తున్న ఓ మహిళ మెడలో ఉన్న బంగారు తాడును గమనించిన నిందితుడు ఆమెతో రాజాం వెళ్లే దారి గురించి అడిగినట్లు నటించి, ఆమెతో మాటలు కలిపి, తర్వాత బైక్ను ఆన్లో ఉంచి ఆ మహిళ ను కొట్టి, ఆమె మెడలో ఉన్న బంగారం తాడును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కశింకోట ఇన్స్పెక్టర్ ఏ.స్వామి నాయుడు కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించారు.

%ఐ×% స్వామి నాయుడు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం ం %ూ× ళ%.లక్ష్మణ్ రావు, %ూ× ూ%.మనోజ్ కుమార్, కానిస్టేబుళ్లు డీ.గోపి, శ్రీనివాస్, మహేష్, మూర్తి ఆధ్వర్యంలో ం సాంకేతిక ఆధారాలు, సీసీ టీవీ ఫుటేజ్, నిఘా సమాచారంతో నిందితుడిని గుర్తించి పట్టుకున్నారు.

నిందితుడు ప్రైవేట్ ఉద్యోగం మానేసి బెట్టింగ్ వ్యసనంతో అప్పుల్లో కూరుకుపోయిన నేపథ్యంలో, డబ్బు కోసం ఈ దొంగతనానికి పాల్పడ్డట్టు విచారణలో ఒప్పుకున్నాడు. దొంగిలించిన బంగారు తాడు అమ్మేందుకు విశాఖపట్నం వెళ్తున్న సమయంలో, ఈ రోజు బయ్యవరం వద్ద నిఘా ఉంచిన పోలీసు బృందం అతన్ని అరెస్ట్ చేసి, చోరీకి ఉపయోగించిన బైక్ మరియు బంగారు తాడు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన కశింకోట పోలీస్ బృందాన్ని అనకాపల్లి డిఎస్పీ శ్రావణి అభినందించారు.

**ప్రజలందరికీ విజ్ఞప్తి:**

అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందా. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని డిఎస్పీ శ్రావణి ఈ సందర్భంగా తెలిపారు.

# చింతపల్లి ఏఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన రోడ్డు సాధన కమిటీ సభ్యులు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్వీ నగర్ నుంచి పాలగడ్డ వరకు ఉన్న అంతర్రాష్ట్ర రహదారి మోటారు వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు మరమ్మత్తులపై సంబంధిత శాఖలు నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో, పోలీస్ శాఖ ముందుకువచ్చి రోడ్డులో ఉన్న పెద్దపెద్ద గోతులను కప్పించడంలో భాగంగా ఆర్వీ నగర్ నుంచి లంకపాకల వరకు మెస్తరుగా మరమ్మతులు చేపట్టింది.ఈ నేపథ్యంలో చింతపల్లి ఏఎస్పీ కి గూడెం కొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు రోడ్డు సాధన కమిటీ సభ్యులు బుధవారం పుష్పగుచ్ఛం మరియు సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చింతపల్లి ఏఎస్పీ మాట్లాడుతూ, "ఇంత చిన్న పనికే ప్రజలు ఇలా ఆదరిస్తారనుకోలేదు, చాలా ఆనందంగా ఉంది. రహదారి సమస్య పూర్తిగా పరిష్కారానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను," అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జికె వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాసు, జనసేన మండల కార్యదర్శి సిద్దార్థ మార్కు, సీలేరు సర్పంచ్ పాంగి దుర్గో, దుప్పులవాడ మాజీ సర్పంచ్ అలంగి రాజు, గుమ్మరేవుల మాజీ సర్పంచ్ పూజారి బాబూరావు, గాలికొండ సర్పంచ్ బుజ్జిబాబు, దారకొండ పంచాయతీ కాంగ్రెస్ నాయకుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేసిన , పోలీస్ శాఖ రోడ్డు మరమ్మతులకు ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంతర్జాతీయ డ్రగ్స్ డేలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**చింతపల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు**

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 25:** చింతపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలోఅంతర్జాతీయ డ్రగ్స్ దేను పురస్కరించుకొని స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలుర - 1)లో బుధవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. చింతపల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, దానివల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యం. యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా నిరోధించాల్సిన ఆవశ్యకతను ఎస్ఐ వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా వివరించారు. డ్రగ్స్ వల్ల సమాజానికి, వ్యక్తిగత జీవితాలకు కలిగే నష్టాలను ఆయన తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలని సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు త్వరలో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై వ్యతిరేకతను పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడొచ్చని పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు పడాల్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం జన్ మన్ గృహ బిల్లులకు మోక్షం

**రూ.21.71 కోట్ల పెండింగ్ బిల్లుల చెల్లింపులకు చర్యలు**

**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 25:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో పీఎం జన్మన్ గృహ పెండింగ్ బిల్లులకు ప్రభుత్వం నుంచి మోక్షం లభించింది. పాడేరు డివిజన్ పరిధిలో అన్ని మండలాలకు బిల్లులు క్లియర్ అయ్యాయి.నేడు రేపు బిల్లులు లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాలో జమ అయ్యే అవకాశం ఉంది అని పిడి బి బాబు నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# గుల్లలపాలెం, రామనగర్ల లో డ్రెయిన్లు నిర్మించేందుకు జీవీఎంసీకి రూ.8 కోట్లు

● పశ్చిమ ఎమ్మెల్యే, విప్ గణబాబు ప్రత్యేక చొరవతో ముందుకొచ్చిన అధికారులు

● జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సమక్షంలో ఒప్పందాలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూన్ 25** :జిల్లాలోని పలు అభివృద్ధి పనులు, అగ్నిమాపక వాహనాల కొనుగోలు నిమిత్తం హెచ్.పి.సి.ఎల్. సంస్థ జిల్లా యంత్రాంగానికి రూ. 8.75 కోట్ల విరాళం ప్రకటించింది. ఈ మేరకు పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు సమక్షంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిష నర్ కేతన్ గార్గ్ లతో సదరు సంస్థ ప్రతినిధులు కలెక్టర్ ఛాంబర్లో బుధవారం సాయంత్రం ఒప్పం దాలు కుదుర్చుకున్నారు. పశ్చిమ నియోజకవ ర్గం పరిధిలోని గుల్లలపాలెం, రామ నగర్ లలో డ్రెయిన్లు నిర్మించేందుకు జీవీఎంసీకి రూ. 8 కోట్లు అందించింది. అలాగే ఆధునిక సదుపాయాలు కలిగిన మూడు మిస్ట్ అగ్నిమాపక యంత్రాలను కొనుగోలు చేసుందుకు గాను జిల్లా యంత్రాం గానికి రూ. 75 లక్షల ఆర్థిక సాయం అందజేసిం ది. సంబంధిత పత్రాలను మార్చుకున్న అధికా రులు, వాటిపై సంతకాలు చేశారు. జిల్లా అభివృ ద్ధికి ముందుకొచ్చిన హెచ్.పి.సి.ఎల్. సంస్థ ప్రతినిధులకు విప్ గణబాబు, కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ధన్యావాదాలు తెలిపారు.

ఈ ఎంఓయూల కార్యక్రమంలో హెచ్.ఆర్. సీజీఎం జి. కిరణ్ కుమార్, ఈడీ రామనాథన్ రామకృ ష్ణన్, పీఆర్వో కాళీ నర్సింహం పాల్గొన్నారు.

## దామనపల్లిలో లంక వీధికి త్రాగునీటి బోరు - సర్పంచ్ కె. రామకృష్ణ ప్రారంభం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 25:**దామనపల్లి గ్రామ పంచాయతీలోని లంక వీధిలో త్రాగునీటి సమస్యకు పరిష్కారంగా మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) నిధుల ద్వారా ఏర్పాటు చేసిన బోరుబావి శంకుస్థాపన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కె.రామకృష్ణ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎన్నో ఏళ్లుగా త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు ఇది ఎంతో ఉపశమనం కలిగించనున్నది. ఈ బోరుబావిని మంజూరు చేయడంలో కీలకపాత్ర పోషించిన ఎంపీపీ బోయిన కుమారికి,ఎంపిటిసి భీమరాజుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం" అన్నారు.అలాగే, ఈ పనిలో అన్ని విధాలుగా సహకరించిన స్థానిక అధికారులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బందికి కూడా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా మరిన్ని సేవా కార్యక్రమాలను త్వరలో చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.గ్రామస్తులు ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని అభినందిస్తూ, సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రంగురాళ్ల తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు

చింతపల్లి అటవీశాఖ రేంజ్ అధికారి అప్పారావు.







**చింతపల్లి పెన్ పవర్ జూన్ -** చింతపల్లి మండలంలోని చౌడుపల్లి పంచాయతీ పరిధిలోనిసత్యవరం-గురుగూడెం గ్రామాల అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని కొంతమంది రంగురాళ్ల వ్యాపారులు, స్థానిక గ్రామస్తులను ప్రోత్సహించి అక్రమ తవ్వకాలు చేపడుతున్నట్లు సమాచారం అందిందని చింతపల్లి అటవీశాఖ రేంజ్ అధికారి బొజ్జ అప్పారావు తెలిపారు. ఈ నేపథ్యంలో చింతపల్లి డివిజన్ అటవీశాఖ అధికారి వై.వి. నర్సింగరావు ఆదేశాల మేరకు రంగురాళ్ల తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు, లోతైన గోతులను గుర్తించి వాటిని మద్దతుగా ఉన్న సీసా ముక్కలతో నింపి మూసివేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేంజ్ అధికారి అప్పారావు అటవీ ప్రాంతాల్లో జరగుతున్న అక్రమ తవ్వకాలు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించినవారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తామని, వన్యప్రాణులను వేటాడితే వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధిస్తామని స్పష్టం చేశారు. అక్రమ తవ్వకాలను నియంత్రించేందుకు అటవీశాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ నుండి భూషణం, అటవీశాఖ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా శాంతి స్థూపం నిర్మాణం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 25:**మావోయిస్టుల ప్రభావానికి చెక్ పెట్టే విధంగా, అల్లూరి జిల్లా జీకే వీధి మండలంలోని దుప్పులవాడ గ్రామంలో గిరిజనులు ఐక్యంగా శాంతి స్థూపాన్ని నిర్మించారు. "మావోయిస్టులు వద్దు %-% గిరిజనుల అభివృద్ధి ముద్దు" అనే నినాదాలతో శాంతి సందేశాన్ని పంపిన ఈ కార్యక్రమంలో, దుప్పులవాడతో పాటు చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గతంలో మావోయిస్టులు ఇన్ఫార్మర్ నెపంతో అమాయక గిరిజనులను పొట్టనపెట్టుకున్న ఘటనలు గిరిజనుల మనసుల్లో గాయాలు మిగిల్చాయని, వారి వల్ల ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని గిరిజనులు వాపోయారు. ఇప్పుడు పరిస్థితులు మారాలని, మావోయిస్టులు మానవతా దృక్పథంతో జనజీవన స్రవంతిలో కలవాలని, గ్రామీణ ప్రాంత అభివృద్ధికి సహాయపడాలని వారు కోరుతున్నారు.శాంతి స్థూప నిర్మాణం ద్వారా గిరిజనులు ఒక ప్రత్యేకమైన సందేశాన్ని పంపిస్తున్నారు %-% శాంతి, భద్రత, అభివృద్ధి కోరుకుంటున్నామని, హింస లేకుండా జీవించాలనుకుంటున్నామని.ఈ కార్యక్రమంలో కొమ్ములువాడ, బంధవీధి, గొర్రిలోవ, దుప్పులవాడ, రస్యగూడ, కొత్తపాకల, చల్లని శిల్ప తదితర గ్రామాల గిరిజనులు పాల్గొనడం జరిగింది.

# గ్రామ సభలో డి.ఎ జుగా కార్యక్రమం విజయవంతం.





**గుమ్మలక్ష్మీపురం జూన్ 25. పెన్ పవర్.**రేగిడి గ్రామంలో బుధవారం నాడు, ఎం.పీ.డీ.వో శ్రీవిక్రమరావు ఆధ్వర్యంలో జుగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.
ఈ మేరకు ఎం.పీ.డీ.వో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు మరిన్ని సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని ఆయన ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా ఈ కార్యక్రమం ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అలాగే చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత కోచింగ్ శిక్షణ తరగతులు నిర్వహించి, నిరుద్యోగ భృతిని తగ్గించేందుకు కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతంలో రైతులకు భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి,ఏజెన్సీ ప్రాంతంలో మలేరియా జ్వరాలు తీవ్రత ఎక్కువ ఉన్నందువలన అప్రమత్తంగా ఉండి,ప్రతి ఒక్క రోగికి రక్త పరీక్షలు నిర్వహించి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అనంతరం ఐ.సి.డి.ఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేసి వారు పెట్టిన స్టాల్స్ ను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి పేసా చట్టం ప్రెసిడెంట్ :- కిల్లక. సుందర్రావు, శ్రీహరి,మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ :- కృష్ణారావు,వీఆర్వో.హరికృష్ణ. సచివాల సిబ్బంది ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గొర్రెలదుర్రి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించండి





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 25 :** చింతపల్లిమండలం చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని గొర్రెలదుర్రి గ్రామం రహదారి సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు. దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ గ్రామం విషయంలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో 30 సంవత్సరాలుగా పీటీజీ తెగకు చెందిన సుమారు 20కి పైగా గిరిజన కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు పక్కా రహదారి కల్పించబడలేదని గ్రామస్తులు కే. జోగారావు, కే. చంద్రరావు, వి. సుబ్బారావులు వివరించారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి, అత్యవసర వేళల్లో డోలిమోతలు తప్ప మరో మార్గం లేకుండా పోతుందని వారు వాపోయారు. అంతకుముందు పశువుల బంధ నుంచి చెరువు వీధి మీదుగా వంచుల చెరపల్లి వరకు రహదారి మంజూరైనా అది నిర్మాణ దశలోనే అర్థాంతరంగా పనులు నిలిపివేశారని, సుమారు 15 సంవత్సరాల క్రితం కొంత మేర పనులు ప్రారంభించి అర్థాంతరంగా వదిలేయడంతో రహదారి నేడు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి రహదారి అత్యవసరం అని, పశువుల బంధ చెరువు వీధి నుంచి వంచుల చెరపల్లి వరకు సుమారు మూడు కిలోమీటర్ల రహదారిని నిర్మించినట్లయితే తమ గ్రామంతో పాటు తమ చుట్టుపక్కల ఉన్న నాలుగు గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, వెంటనే పక్కా రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధి మాటల్లో కాదు, చర్యల్లో చూపించాలని వారు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు తమ గ్రామంపై దృష్టి సారించి రహదారి నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నారు.

## బ్లాక్ డే వ్యతిరేకంగా సెమినార్



**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 25:**
అత్యయిక స్థితి కి వ్యతిరేకంగా బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక విజయా రెసిడెన్సీ హోటల్ లో "సెమినార్" నిర్వహించారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా బీవీకే కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ వై. సత్యారావు మాష్టారు, బీవీకే కళాశాల పూర్వ సూపరేండెంటంట్ దువ్వూరి సత్యనారాయణ మూర్తి పాల్గొని ఆ నాటి చీకటి రోజుల గురించి, అప్పటి దమన కాండ గురించి వివరించారు. అప్పటి అత్యయిక స్థితి కి వ్యతిరేకంగా పోరాడిన సత్యాగ్రహులను సన్మానించారు. ఈ కార్యక్రమ కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి
బి వి స్ వర్మ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రవిరాజు , ఇతరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘన సత్కారం



**గాజువాక పెన్ పవర్ జూన్ 25:**పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి కణితి లో ఉన్న జిల్లా ఉన్నత ప్రాథమిక పాఠశాల చదువుతున్న విద్యార్థుల చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఒంగోల్ ట్రిపుల్ ఐటీ లో సీట్ సంపాదించిన అల్లు చాందిని, శ్యామ్ లను టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం ఆధ్వర్యంలో స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ఘనంగా సత్కరించారు . ముఖ్య అతిథులు దుస్సాలువా మరియు మెమొంటోతో సత్కరించారు .అనంతరం బోండా మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని, ఇప్పుడు చదవబోయే చదువులో మంచి నైపుణ్యత కనబరచాలని, ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకొని చదవాలని, ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన పాఠశాల యాజమాన్యం వారికి ధన్యవాదములు తెలిపారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, పావడ రమణమూర్తి, స్కూల్ హెడ్ మాస్టర్ సూర్య ప్రకాష్, మన్నాజీ, నారాయణ, ఉపాధ్యాయులు మరియు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏ.టి.డబ్ల్యు.ఓ ను సన్మానించిన టి.ఆర్.ఎఫ్ నాయకులు.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 25. పెన్ పవర్.**బదిలీ పై వెళుతున్న ఏ.టి.డబ్ల్యు ఓ సురేష్ కుమార్ నీ సన్మానించిన - ట్రైబల్ రైట్స్ ఫోరం నాయకులు.పార్వతిపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం ఏ.టి.డబ్ల్యు.ఓ.గా పనిచేస్తూ ఇటీవల కాలంలో బదిలీపై వెళ్తున్న సురేష్ కుమార్ ని ట్రైబల్ రైట్స్ ఫోరం నాయకులు సన్మానించి, ఈ ప్రాంతంలో పనిచేసిన కాలంలో గిరిజనుల విద్యాభివృద్ధి కోసం ఇప్పటివరకు ఎంతగానో కృషి చేసిన సురేష్ కుమార్ ని అభినందిస్తూ జీవితంలో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని తెలియజేయడమైనది.ఈ కార్యక్రమానికి.ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు.జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణారావు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ధోను సురేష్.తదితరులు పాల్గొన్నారు.

## కాలబైరవ స్వామికి అమావాస్య సందర్భంగా అభిషేకం ప్రత్యేక పూజలు



**గాజువాక: పెన్ పవర్, జూన్ 25:**జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ ప్రాంతంలో ఉన్న గరుడాద్రి కొండపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్య పురస్కరించుకొని ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కాలభైరవ స్వామికి అభిషేకాలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. కాలభైరవ స్వామికి ఎంతో ఇష్టమైన రోజు అమావాస్యని చెప్పేరు. అమావాస్యలలో ఎంతో శక్తివంతమైనదిగా మన పెద్దలు చెబుతారని అన్నారు. ఇంతటి శక్తివంతమైన ప్రాముఖ్యత కలిగిన అమావాస్యలో కాలభైరవ స్వామిని దర్శించుకుని పూజిస్తే వారి అనుకున్న కోరికలు తీరుతాయని ప్రజల విశ్వసిస్తారు అన్నారు. అనంతరం పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు. మీ యొక్క పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారిద్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలలో కొవిరి జానకి, దేవి టీచర్, పద్మ, హిమజ,అనిత, చాముండేశ్వరి, మరియు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దుడ్డుఖిల్లు.పంచాయితీ లో క్లోరినేషన్ డ్రైవ్ కార్యక్రమం.

**గుమ్మలక్ష్మీపురం జూన్ 25, పెన్ పవర్.** దుడ్డుఖల్లు గ్రామపంచాయతీ పరిధి.గ్రామాలలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకులను మరియు గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను,బుధవారం నాడు గ్రామ సర్పంచ్ :-నిమ్మక. నీలావతి,మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీ :-ఎస్. రామకృష్ణ ఆధ్వర్యంలో క్లీనింగ్ మరియు క్లోరినేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ మేరకు పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ మాట్లాడుతూ.గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి వాటర్ ట్యాంకును క్లీనింగ్ చేస్తూ క్లోరినేషన్ డ్రైవ్ చేయడం జరిగిందని అన్నారు, అంతేకాకుండా గ్రామాల్లో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి,శానిటేషన్ చెయ్యటం జరిగిందని అన్నారు. అదేవిదంగా ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రతీ ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, పరిసరాలు పరిశుభ్రత తో పాటు ఆరోగ్య సూత్రాలు కూడా పాటించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమానికి సెక్రటరీ,సర్పంచ్ తో పాటు బి.జె.పి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు:- నిమ్మక.సింహాచలం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## మహాశివుని చిత్రం 'చంద్రేశ్వర' గ్రాండ్‌గా విడుదల



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 24 :** శివుని చిత్రం జూన్ 27న విడుదల కాబోతోంది. 'కన్నప్ప'తో పాటు మహాశివుడి బ్యాక్‌డ్రాప్‌లో రూపుదిద్దుకున్న చిత్రం 'చంద్రేశ్వ ర'. 'అదృశ్య ఖడ్గం' అనేది ట్యాగ్‌లైన్. శివ బాలాజీ ఫిలింస్ పతాకంపై బేబీ అఖిల సమర్ప ణలో.. సురేష్ రవి, ఆశా వెంకటేష్ హీరో హీరో యిన్లుగా జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్ర చారి నిర్మించిన ఆర్కియాలజీ సస్పెన్స్ అండ్ హారర్ థ్రిల్లర్ చిత్రం 'చంద్రేశ్వర'. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడు దలైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ట్రెమండస్ రెస్పాన్స్‌ను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేయగా, జూన్ 27న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు,ఈ సందర్భంగా నిర్మాత రవీంద్ర చారి మాట్లాడుతూ.. "శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లు 'చంద్రేశ్వర' మూవీతో నేను పరిశ్రమలోకి అడుగుపెడుతున్నాను. ఆర్కియాలజీ నేపథ్యంలో ఎమోషన్స్‌తో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రమిది. ఏ టెక్నాలజీ లేని ఆ కాలంలో మన పూర్వీకులు గొప్ప దేవాల యాలు నిర్మించారు. అప్పటి వారి జీనవ విధానం ఎలా ఉండేది? అనే అంశాలు ఆకట్టు కుంటాయి. ఆర్కియాలజీ బ్యాక్‌డ్రాప్‌లో ఇంత వరకు ఇలాంటి సినిమా రాలేదని గర్వంగా చెప్పగలం. ఈ సినిమాకు సంగీతం ప్రధాన హైలెట్‌గా ఉంటుంది. ఇందులో సాంగ్స్ అన్నీ అత్యద్భుతంగా వచ్చాయి. 'ఈశ్వరా.. నా పరమేశ్వరా', 'అఖిల అఖిల' డ్యూయెట్ సాంగ్, 'నమస్తే చిదంబరం' అనే సాంగ్.ఇలా సాంగ్స్ అన్నీ వండర్‌ఫుల్‌గా వచ్చాయి. ప్రస్తుతం ఈ పాటలు ట్రెండ్ అవుతున్నాయి. సినిమా కూడా సస్పెన్స్, హారర్ అంశాలతో అత్యద్భుతంగా వచ్చింది. ఈ సినిమాను జూన్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాము. ఈ వారం లో రెండు భక్తి సినిమాలు ఒకటి 'కన్నప్ప', రెండు 'చంద్రేశ్వర' పోటాపోటీగా విడుదలవుతు న్నాయి. ఈ రెండు సినిమాలు బ్రహ్మాండమైన విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాము. దర్శకుడు అద్భుతంగా ఈ సినిమాను రూపొం దించారు. చివరి నిమిషం వరకు ఈ సినిమా అత్యంత ఉత్కంఠ భరితంగా ప్రేక్షకులను సినిమాలో లీనమయ్యేలా చేస్తుంది. ఎటువంటి అశ్లీలత ఇందులో ఉండదు. సెన్సార్ నుంచి క్లీన్ యు సర్టిఫికెట్ వచ్చింది. ప్రేక్షకులు ఈ సినిమా ను చూసేందుకు థియేటర్లకు తరలివచ్చి బ్రహ్మాండమైన సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా ము. ఈ జర్నీలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని తెలిపారు.

సురేష్ రవి, ఆశ వెంకటేష్, నిలగల్ రవి, బోసే వెంకట్, అడుకులం మురుగదాస్ గజరాజ్, జె ఎస్ కే గోపి, తదితరులు నటించిన ఈ చిత్రానికి

సంగీతం: జెరాడ్ ఫిలిక్స్, డిఓపి: ఆర్వి సీయోన్ ముత్తు,సింగర్స్: సాయి చరణ్,లిరిక్స్: వెంకట్, జ్యోతి, డిటిఎస్: శ్యామ్, ఎడిటర్: నందమూరి హరి, పిఆర్వో: బి. వీరబాబు, కో ప్రొడ్యూసర్ పి.సరిత, వి. బాలకృష్ణ,ప్రొడ్యూసర్: డాక్టర్ రవీంద్ర చారి, డైరెక్టర్: జీవి పెరుమాళ్ వర్ధన్

## 2005 సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

- బంగారుమెట్ట పంచాయతీలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం.
- ముంచంగిపుట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి గిరడ మురళీకృష్ణ.





**ముంచంగిపుట్టు పెన్ పవర్, జూన్ 25.**మండలంలో గల బంగారుమెట్ట పంచాయతీ రైతు సేవ కేంద్రం పరిధిలో గిరిజన రైతులందరికి సమాచారం హక్కు చట్టంపై మండల వ్యవసాయశాఖ అధికారి గిరడ మురళికృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005 అనేది భారత ప్రభుత్వంచే రూపొందించబడిన ఓ చట్టం అన్నారు. ఈ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉంటారని, ఈ చట్టం పౌరులకు ప్రభుత్వ కార్యకలాపాల గురించి తెలుసుకోవడానికి పారదర్శకతను పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ చట్టం ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను పెంచడానికి అవినీతిని నిరోధించడానికి సహాయ పడుతుందన్నారు. ఈ సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరికి జవాబుదారీతనంగా ఉంటుందని, ప్రజల అభ్యర్థనలకు ప్రభుత్వ అధికారులు సకాలంలో ప్రతిస్పందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార శాఖ అధికారి ఉంటారని, సమాచారాన్ని అందించడానికి బాధ్యత వహిస్తారన్నారు. ప్రభుత్వ కార్యాలయం నుండి సమాచారాన్ని పొందడంలో విఫలమైతే పౌరులు అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం,

ప్రభుత్వ పాలనలో జవాబు దారీతనం, పారదర్శకతను పెంపొందించడం, అవినీతిని తగ్గించడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం 2005 సమాచారం హక్కు చట్టం ఎంతగానో దోహద పడుతుందన్నారు. తెలుగులో ఆర్.టి.ఐ దరఖాస్తు ఎలా సమర్పించాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంతో పాటు "పొలం పిలుస్తుంది" కార్యక్రమం కూడ నిర్వహించమని మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

# యువత గంజాయి, డ్రగ్స్, మద్యపానం





- భవిష్యత్ తరాల రక్షణలో భాగస్వామ్యం అవ్వండి -నషాముక్త భారత్ ర్యాలీ
- నేడు జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో నషా ముక్త్ భారత్ ర్యాలీ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జూన్ 25 :**జిల్లా కేంద్రం మరియు నియోజకవర్గ కేంద్రాలలో నషా ముక్త్ భారత్ ర్యాలీని గురువారం సాయం త్రం 4.30 గంటల నుండి 5.30 గంటల వరకు పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మం దిరం లో నషా ముక్త్ భారత్ ర్యాలీ కార్యక్రమం పై జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావుతో కలిసి సంబంధిత అధికారులతో వీడి యో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమన్ని ప్రజ ల్లో విస్తృత అవగాహన కలిగించేలా రూపొందిం చాలని సూచించారు. వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి, నర్సీప ట్నం ఆర్డీఓ లు, డి ఎస్పీ లు, సీ ఐ లు, ఎంపీడీఓ లు,తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గలలో భారీ ఎత్తున నిర్వహించాలని ఆమె ఆదేశించారు. భవిష్యత్ తరాల రక్షణలో భాగస్వామ్యం అవ్వండి %-% నషాముక్త భారత్ ర్యాలీకి యువత, మహిళలు, విద్యార్థులు, గ్రామ /వార్డు సచివా లయల సిబ్బంది మరియు ఆశా, అంగన్వాడీ వర్కర్లు ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. "యువత గంజాయి, డ్రగ్స్, మద్యపానం వంటి దురాచారాల వలలో పడకుండా ఉండే విధంగా వారిలో చైతన్యం కలిగించడమే మన బాధ్యత అని, నేటి తరానికి, రేపటి భవిష్యత్ పౌరులకు స్వచ్ఛమై న, ఆరోగ్యకరమైన సమాజంను అందించాలం టే, ఈ విధమైన చైతన్య ర్యాలీలు కీలకమైనవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం కేవలం అవగాహన కార్యక్రమం కాక, ఒక సామాజిక ఉద్యమంగా మారాలన్నారు. నషా ముక్త్ భారత్ భారీ ర్యాలీని కార్యక్రమం జిల్లా కేంద్రంలో రేపు గురువారం సాయంత్రం 4.30 గంటల నుండి 5.30 గంటల వరకు అనకాపల్లి పట్టణం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుండి పెంటకోట భవనం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. అదే సమయంలో అన్ని నియోజక వర్గ ప్రధాన పట్టణ కేంద్రల్లో ర్యాలీలు, అవగా హనా సదస్సులు నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు. ఒకవేళ నియోజకవర్గ ప్రధాన పట్టణ కేంద్రాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నారని వివరించారు. నియోజకవర్గ పట్టణ కేంద్ర ల్లో జరిగే ర్యాలీలో పాల్గొనకపోతె మండల కేంద్రాల్లో జరిగే ర్యాలీ లు అవగాహన సదస్సులో పాఠశాలలు, కళాశాలల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, అంగన్వాడీ ,ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలాని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను రౌండ్ టేబుల్ చర్చలు, ప్రచార ర్యాలీలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, మైమ్స్ వంటివి ఉపయోగించి చైతన్యవంతంగా మలచాలని సూచించారు. ప్రతి అధికారి తమ పరిధిలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందు కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలసి ర్యాలీలో పాల్గొని "నషాముక్త భారత్" లక్ష్యాన్ని సాకారం చేయడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు, యువజన సంఘా లు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు షేక్ అయిషా, వీ వీ రమణ, డి ఎస్పీ లు, సీ ఐ లు, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు

## నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలి





**-21వ వార్డులో జీవీఎంసీ కమిషనర్ విస్తృత పర్యటన.**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 25 :** విశాఖ నగర పరిశు భ్రతకు ప్రాధాన్యతను ఇవ్వా లని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 3వ జోన్ 21వ వార్డు చిన్న వాల్తేరు లోని మసీదు వీధి ,విజయనగర్ కాలనీ ,నేతాజీ నగర్, కొయ్య వీధి ,చిన్న వాల్తేర్ అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో విస్తృతం గా పర్యటించారు. జీవీఎంసీ కమిషనర్ మా ట్లాడుతూ నగర పరిశుభ్రత కాలువలోని వ్యర్థాల తొలగింపు మొదలైనవి ప్రతిరోజు విధిగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 21వ వార్డులో పలుచోట్ల కాలువలలో పారుతు న్న మురుగునీటిని పరిశీలించి నిత్యం కాలువ లు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించా రు. వార్డులోని ఉన్న పుష్కార్టును పరిశీలించి వాటిని అన్నిచోట్ల వినియోగించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్ ను ఆదేశించారు. కొయ్య వీధిలోని ప్రధాన కాలువ లోని జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించి వర్షాకాలంలో గెడ్డలు పొంగిపొర లకుండా కాలువలోని వ్యర్థాలు లేకుండా ఎప్పటి కప్పుడు పూడిక తీత పనులు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ. ఎన్ .వి .నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. మసీద్ వీధిలోని కాలువలు, రోడ్లు పై భవన నిర్మాణ వ్యర్థాలను గమనించి వాటిని యుద్ధ ప్రాతిపది కపై తొలగించి వాటి ఫోటోలను అప్లోడ్ చేయా లని ప్లానింగ్ కార్యదర్శిని ఆదేశించారు. కొత్తగా భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణదారులు వారి భవనాలు పూర్తి అయ్యేవరకు ఆయా భవన నిర్మాణాలను పూర్తిగా కప్పి ఉంచాలని, అలాగే భవన నిర్మాణ సామాగ్రిని రోడ్లపై వేయకుండా భవనాల కాంపౌండ్ వాల్ లోపల వేసేలా చర్యలు చేపట్టాలని జోనర్ కమిషనర్ ను ఆదేశించారు.వీధులలో తాగునీరు సమస్య పైన వీధి దీపాల నిర్వహణ పైన స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో సోలార్ వీధిలైట్ల తో సహా మొత్తం 331 వీధిలైట్లు ఉన్నాయని వాటిలో 16 వీధిలైట్లు వెలగడం లేదని వార్డు ఇమ్యూనిటీ కార్యదర్శి కమిషనర్ కి వివరించగా అన్ని వీధిలైట్లు వెలిగేలా నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరిం చాలన్నారు .దుకాణాల ముందు ఉన్న డస్ట్ బిన్లను పరిశీలించి ప్రతి దుకాణం దుకాణాలతో తప్పనిసరిగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాల ని రోడ్లను, ఫుట్ పాతులను ఆక్రమించి వ్యాపా రాలు నిర్వహించరాదని వ్యాపారస్తులను ఆదేశించారు. వార్డులోని ఎన్ని నివాసాలకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కలిగి ఉందని ఎమినిటీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని శత శాతం అన్ని నివాసాలకు భూగర్భమైనది వ్యవస్థ కలిగి ఉండాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశిం చారు.రోడ్డుపై ఉన్న మ్యాన్ హెూల్స్ లో వ్యర్థాలు పడకుండా జాలీలను అమర్చాలన్నారు.

అనంతరం చిన్న వాల్తేరు లోని మెంటల్ హాస్పి టల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో పరిశుభ్రతతో పాటు వేడివేడిగా ఆహారాలను అందించాలన్నారు. రోజుకు ఎంతమంది అన్నా క్యాంటీన్ ను వినియోగిం చుకుంటున్నారని నిర్వాహకులను ఆరా తీశారు. వాష్ బేసిన్లు, టాయిలెట్లు , పరిసరాల పరిశుభ్రత,టోకెన్ సిస్టం, వడ్డింపులను స్వయం గా పరిశీలించి అన్న క్యాంటీన్లోని విధులు నిర్వహిస్తున్న వారికి సకాలంలో జీతాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిత్యం వేడి ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని నిర్వాహకులకు సూచించారు.

ఈ పర్యటనలో జీవీఎంసీ ప ఏ ఎమ్ ఓ హెచ్- బి .ప్రసాద రావు, కార్యనిర్వహక ఇంజనీరు గంగాధర్, సుధాకర్ ,పద్మావతి, ఉప కార్య నిర్వహక ఇంజనీరు విల్సన్, ఏపీడి రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో భూసారాన్ని పెంచుదాం.





ఏవో శంకరరావు.

**గుమ్మలక్ష్మీపురం జూన్ 25.పెన్ పవర్.**మండలంలో కొండవాడ పంచాయితీ ఒప్పంగి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఏవో శంకర్రావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తద్వారా ఏవో శంకర్రావు రైతులతో ప్రకృతి వ్యవసాయ విధానాన్ని గురించి వివరించారు.మరియు నవధాన్య విత్తనాలు ఆయన చేతుల మీదుగా రైతులకి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో శంకర్రావు మాట్లాడుతూ రాగులు వాటి దిగుబడి గురించి వివరిస్తూ.పురుగులు తెగులు వాటిపై సోకే వ్యాధుల గురించి కూడా వివరించారు. ప్రకృతి వ్యవసాయము చేసే ప్రతి రైతు చిరుధాన్యాలతో ముందుకు నడవాలని. ఇటువంటి రసాయన ఎరువులు వాడకుండా భూమిని 365 రోజులు పంటలతో కప్పి ఉంచాలని. రైతులకు ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రైతులు. పంచాయితీ సర్పంచ్, మీనక కృష్ణారావు. అగ్రికల్చర్ అసిస్టెంట్, అర్జున్ రావు. యూనిట్ ఇంచార్జ్,కిమిడి భూషణ్ రావు.పువ్వల ప్రసాద్ టి రవికుమార్.భాస్కర్ రావు.సతీష్. పత్తిక విన్నారా.గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ ను కలిసిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే ఆదీప్ రాజు



**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 25 :** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డిని, పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## పవన్.. దమ్ముంటే వారిద్దర్నీ తొక్కిపెట్టి నార తీయాలి

మాజీ మంత్రి ఆర్కే రోజా



**తాడేపల్లి: పెన్ పవర్, జూన్ 25** ఏపీలో కూటమి సర్కార్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మహిళల అక్రమ రవాణాపై పవన్ ఎందుకు మాట్లాడటం లేదు? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ సభలకు జనం రాకుండా చేయాలనేది ప్రభుత్వ కుట్ర అని ఆరోపించారు.

మాజీ మంత్రి ఆర్కే రోజా తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేశారు. పాలనను పక్కన పడేసి దాడులు, అరాచకాలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. వైఎస్ జగన్‌ను ప్రజలు ఓడించలేదు.. ఈవీఎంల గోల్‌మాల్‌తో ఓడించారు. వైఎస్ జగన్ సభలకు జనం రాకుండా చేయాలనేది ప్రభుత్వ కుట్ర. అధికారం శాశ్వతం కాదని గుర్తు పెట్టుకోవాలి. ఈవీఎంలతో గెలిచామన్న అహంకారం వారి మాటల్లో కనిపిస్తుంది. మహిళల అక్రమ రవాణాపై పవన్ ఎందుకు మాట్లాడటం లేదు?. ఇప్పుడు మీ ప్రభుత్వమే ఉంది కదా పవన్ కల్యాణ్. మరి ఇప్పుడు చంద్రబాబు, లోకేష్‌ను తొక్కిపెట్టి నార తీయాలి కదా' అని ప్రశ్నించారు.

# ప్రజా పంపిణి బియ్యము ఆకస్మిక తనిఖీ

**శ్రావణ్ షిప్పింగ్ సర్వీసెస్లో 115 మెట్రిక్ టన్నుల బియ్యము**
**గేటు వే ఈస్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్లో,**
**150 మెట్రిక్ టన్నుల బియ్యము**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 25 :**విశాఖపట్నం జిల్లాలో ప్రజా పంపిణి బియ్యము పోర్ట్ ఏరియా నందు అక్రమముగా రవాణా కంటైనర్ ఫైర్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేయడమ యినది. వాటిలో భాగముగా జూన్ 23 తేదిన శ్రావణ్ షిప్పింగ్ సర్వీసెస్, చినములగాడ, విశాఖపట్నం తనిఖీ చేయడమయినది. సదరు తనిఖీ నందు మూడు లారీల నుండిదించిన 115 మెట్రిక్ టన్నుల బియ్యమును కంటైనర్ లలో ఉంచబడిన ఆదాని ఎక్స్పోర్టర్ (ఏజెంట్–శ్రీ షిప్పింగ్) దిగా గుర్తించడమయినది మరియు యింకొక లారీ నందు నిల్వ ఉంచిన 35 మెట్రిక్ టన్నుల బియ్యమును స్పాంజ్ ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎక్స్పోర్టర్ ఏజెంట్ –లోటస్ షిప్పింగ్ సర్వీసెస్ గుర్తించడమయినది. సదరు అనుమానిత 150 మెట్రిక్ టన్నుల బియ్యము యొక్క నమూనాలను తగు ల్యాబ్ టెస్టింగ్ కొరకు సేకరించడబడి పంపడమయినది.జూన్ 24 తేది న కుడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చడమయినది గేటు వే ఈస్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, సి ఎఫ్ ఎస్, వి. పి టి షీలా నగర్ నందు 156 మెట్రిక్ టన్నుల అనుమానిత పిడిఎస్ బియ్యము శ్రీరామ్ ఫుడ్ ఇండస్ట్రీ నాగపూర్ మహారాష్ట్ర ద్వారా సప్లై చేయబడి, (6) కంటైనర్ల నందు గుర్తించడమయి నది మరియు పంచవటి, టోల్ గేటు వద్ద ఛత్తీస్గఢ్ నుంచి 4 లారీల ద్వారా రవణా కాబడిన 167 మెట్రిక్ టన్నుల అనుమానిత పిడిఎస్ పరిశీలన బియ్య ముగా గుర్తిం చడమయినది. సదరు బియ్యము యొక్క నమూనాలను ల్యాబ్ టెస్టింగ్ కొరకు సేకరించ డబడినవి .ప్రజా పంపిణి బియ్యము ను అక్రమముగా రవాణా చేయుట మరియు నిల్వ ఉంచి న యెడల వారిపై నిత్యావసర సరుకుల చట్టం ప్రకారము 6–ఏ కేసులు మరి యు బి.ఎన్.ఎస్ ఆక్ట్ ప్రకారము క్రిమినల్ కేసులు నమోదు చేయబడునని తెలియచే యడమయినది .

# పీఎం జన్మాన్ గృహాల బిల్లులు తక్షణమే చెల్లించాలి







- బీసీవై జిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్ డిమాండ్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 25:**అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతంలో పీఎం జన్మాన్ పథకంలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన గృహాల నిర్మాణానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయని బీసీవై జిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్ ఆరోపించారు. ఈ గృహాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు ఇంకా పూర్తిగా విడుదల కాలేదని, అలాగే ఇప్పటికే నిర్మాణంలో ఉన్న గృహాలకు సంబంధించి బక్కాయి బిల్లులు చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుని బక్కాయి బిల్లులను తక్షణమే చెల్లించాలని, అలాగే రాష్ట్ర కూటమి ప్రభుత్వం వందలాది గిరిజన కుటుంబాలకు గృహాల నిర్మాణంలో ఉపశమనం కలిగించేలా ఒక్కో గృహానికి ?1 లక్ష అదనపు ఆర్థిక సహాయం తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాలలో ప్రజలు ఎక్కడైతే కష్టం పడుతూ జీవనం సాగిస్తున్నారు, వారికి ప్రభుత్వం కనీస భద్రత కల్పించకపోవడం దారుణమని కిల్లో రాజన్ మండిపడ్డారు. తగిన చర్యలు తీసుకోకపోతే బీసీవై ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు చేపడతామన్నారు.

# మాష్టారు రాకకై ప్రతిరోజు విద్యార్థుల ఎదురుచూపులు





- కర్లపొదొర్ లో నేటికీ తేరుచుకొని పాఠశాల
- 26 మంది పీవీటీజీ విద్యార్థులు చదువుకు దూరం.
- నాడు నేడు ద్వారా చేపట్టిన పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలి.
- ప్రభుత్వం స్పందించకపోతే మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.
- లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, విద్యార్థుల తల్లిదండ్రులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 25.**ఉపాధ్యాయుని రాకకై ఆ పాఠశాల విద్యార్థులు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు పాఠశాలకు వచ్చి ఎదురుచూస్తూ.. ఉపాధ్యాయుడు రాలేదని తెలిసి బాధతో మరల ఇంటి ముఖం పడుతున్న ఆ పివిటీజీ 26 మంది విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉన్నాయి. పాఠశాల తెరుచుకుని 13 రోజులు పూర్తయిన ప్రతిరోజు ఉపాధ్యాయుని రాక కోసం ఎదురుచూపులే. అయినా ఉపాధ్యాయుని జాడ కనిపించడం లేదు. ప్రభుత్వం గ్రామంలో గల పాఠశాలలో ఉపాధ్యాయుని నియమించుటకు కనికరించలేదు. తల్లిదండ్రులు వారి పిల్లల జీవితం ఏమవుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో బుధవారం గ్రామంలో ఉపాధ్యాయుని వెంటనే నియమించాలని భారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. వాటి వివరాలు.. మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ, కర్లపొదొర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడులేక పాఠశాల ప్రారంభమై నేటికీ తెరుచుకొని పరిస్థితి ఏర్పడిందని, దీంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందని లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ అన్నారు. పాఠశాల విద్యార్థులతో, గ్రామస్తులతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్లపొదొర్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుని నియామకం తక్షణమే చేపట్టాలని, నాడునేడు పథకంలో నిర్మాణ దశలో ఆగిన పాఠశాల భవనాన్ని తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో 26 మంది పివిటిజి విద్యార్థులు చదువుతున్నారని, ఇది వరకు గ్రామంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు బదిలీపై వేరే పాఠశాలలో వెళ్ళడంతో పాఠశాల పున ప్రారంభం నుండి 13 రోజులు పూర్తి అవుతున్న మూతబడి ఉందన్నారు. విద్యార్థుల ప్రతిరోజు ఉదయం 8 గంటలకు పాఠశాలలో వచ్చి ఉపాధ్యాయుడు కోసం ఎదురు చూస్తూ నిరాశతో ఇంటికి వెళుతున్నారని తెలిపారు. విద్యాశాఖమంత్రి నారా లోకేష్, విద్యాశాఖ ఉన్నత అధికారులు స్పందించకపోవడం దారుణమని, ఆదివాసీ విద్యార్థులపై ఇదేనా మీ కూటమి ప్రభుత్వం చూపే ప్రేమ అనీ ప్రశ్నించారు. విద్య రంగం ఈపరిస్థితికి రావడానికి గత వైసీపీ ప్రభుత్వం కూడ ఓ కారణమని, గత ఐదు సంవత్సరాల పాటు ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయలేదని, అందుచేత అనేక పాఠశాలలు ఉపాద్యాయులులేక మూత బడిందన్నారు. దీంతో విద్యార్దులు డ్రాప్ ఔట్ అవుతున్నారన్నారు. విద్యార్థులు చదువుకు దూరమై ప్రమాదకరమైన రొయ్యల చెరువులో, కంపెనీలో పనికి వలస పోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ వెంటనే భర్తీ చేయాలని, నిర్మాణంలో ఆగిపోయిన నాడు నేడు పాఠశాల భవనం పూర్తి చేయాలని, లేదంటే విద్యార్థుల తల్లి దండ్రులతో మండల విద్యాశాఖ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు వి.నీలకంఠం, కె.గోపాల్, గ్రామస్తులు కామరాజు, శ్రీను, రాజు, లైకోన్, రాంబాబు, కోమటి, కృష్ణ, రాజేంద్ర, జాగత్రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు వెళ్లకుండా..

# వైయస్ జగన్‌ను అడ్డుకునే కుట్రే!

**తాడేపల్లి:** విశేష ప్రజాదరణతో సాగుతున్న వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలను అడ్డుకునేందుకు చంద్రబాబు సర్కారు కుతంత్రాలను కొనసాగిస్తోంది. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికుప్పుడు ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం రలిగిస్తున్న వైయస్ జగన్‌ను అడ్డుకోవడమే ఏకైక లక్ష్యంగా బరి తెగించి వ్యవహరిస్తోంది. జడ్ ప్లస్ కేటగిరీ భద్రత కలిగిన మాజీ సీఎం జగన్ భద్రతా ఏర్పాట్ల పట్ల కుట్రపూరిత వైఖరిని అవలంబిస్తోంది. వైయస్ జగన్‌కు చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని ఏకపక్షంగా జప్తు చేయడం చంద్రబాబు సర్కారు పన్నాగంలో తాజా అంకం. తద్వారా వైయస్ జగన్ భద్రతపై ఉద్దేశపూర్వకంగా ఏడాదిగా సాగిస్తున్న కుట్రలకు మరింత పదునుపెట్టింది. పాలనలో తన ఘోర వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తెర తీసిన తాజా పన్నాగం ఇదిగో ఇలా ఉంది...

**అక్రమ కేసు... ఏకపక్షంగా బుల్లెట్ ప్రూఫ్ వాహనం సీజ్**

ఇటీవల పల్నాడు జిల్లా రెంటపాళ్లలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఉదంతాన్ని వక్రీకరిస్తూ టీడీపీ కూటమి సర్కారు కుట్రలను కొనసాగిస్తోంది. ఆ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి ఓ వాహనం ఢీకొనడంతో మృతి చెందారు. అధికారిక కాన్వాయ్‌లో లేని ఓ ప్రైవేట్ వాహనం (ఏపీ 26 సీఈ 0001 టాటా సఫారీ) ఢీకొనడంతో సింగయ్య మృతి చెందినట్లు తమ విచారణలో వెల్లడైందని స్వయంగా గుంటూరు జిల్లా ఎస్పీ సతీశ్ అధికారికంగా ప్రకటించారు. ఆ వాహనాన్ని పోలీసులు జప్తు చేసి పోలీస్ స్టేషన్‌కు కూడా తరలించారు. కానీ ఆ ఉదంతాన్ని వక్రీకరిస్తూ వైయస్ జగన్‌పై అక్రమ కేసు నమోదుకు ప్రభుత్వ పెద్దలు కుట్ర పన్నారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో ఎస్పీ సతీశ్ మూడు రోజుల్లోనే మాట మార్చాల్సి వచ్చింది.

వైయస్ జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొనే సింగయ్య మృతి చెందారని ఓ కథను తెరపైకి తెచ్చి అక్రమ కేసు నమోదు చేశారు. మూడు రోజుల్లోనే మాట మార్చి అక్రమ కేసు నమోదు చేయుడం వెనుక కుట్ర కోణం తాజాగా బయటపడింది. వైయస్ జగన్ ప్రయాణించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని గుంటూరు పోలీసులు మంగళవారం జప్తు చేసి తరలించుకుపోవడంతో ప్రభుత్వ పన్నాగం స్పష్టమైంది. అంటే వైయస్ జగన్ ప్రయాణించేందుకు పటిష్ట భద్రతా ప్రమాణాలతో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనం అందుబాటులో లేకుండా చేయడమే లక్ష్యమన్నది తేటతెల్లమైంది. ఎందుకంటే ఇదే కేసులో ఇప్పటికే ఓ ప్రైవేటు వాహనాన్ని (ఏపీ 26 సీఈ 0001 టాటా సఫారీ) పోలీసులు జప్తు చేశారు. అదే కేసులో మళ్లీ వైయస్ జగన్ బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తాజాగా జప్తు చేయడం గమనార్హం. తద్వారా బుల్లెట్ ప్రూఫ్ వాహనం అందుబాటులో లేకుండా చేయడమే ప్రభుత్వ పెద్దల లక్ష్యమన్నది స్పష్టమైంది.

**జగన్ భద్రతపై బాబు కుట్రలు..**

వైయస్ జగన్ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలన్నదే చంద్రబాబు ప్రభుత్వ కుట్ర. అందుకోసం ఏడాదిగా కుతంత్రాలు పన్నుతూనే ఉంది. ఏడాదిగా వైయస్ జగన్ పర్యటనల్లో భద్రతా ఏర్పాట్లపై ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోంది. మాజీ సీఎంహోదాలో ఆయన పర్యటనలకు పూర్తి భద్రతా ప్రమాణాలతో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సముకూర్చాలి. కానీ పాతబడిన ఓ డొక్కు వాహనాన్ని ప్రభుత్వం ఇచ్చింది. ఆ వాహనం మొరాయిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. దాంతో ఓ పర్యటునలో ప్రభుత్వం సమకూర్చిన డొక్కు వాహనం నుంచి దిగి మరో ప్రైవేటు వాహనంలో వైయస్ జగన్ పర్యటించారు.

బుల్లెట్ ప్రూఫ్ కాని వాహనంలో ఆయన ప్రయుణించాల్సి రావడంతో వైయస్ఆర్సీపీ నేతలు తీవ్ర ఆందోళ చెందారు. ఎందుకంటే వైయస్ జగన్ పర్యుటనలకు విఘాతం కలిగించేందుకు టీడీపీ గూండాలు ఎటువంటి దుస్సాహసానికైనా తెగించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వైయస్ఆర్సీపీ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు అనుమతితో పార్టీనే ఓ కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని కొనుగోలు చేసింది. ఆ వాహనంలోనే ప్రస్తుతం వైయస్ జగన్ జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ వాహనాన్ని ఆయనకు అందుబాటులో లేకుండా చేయాలని ప్రభుత్వం కుట్ర పన్నింది. అందుకే సింగయ్య మృతి ఉదంతాన్ని వక్రీకరిస్తూ అక్రమ కేసు నమోదు చేసి వైయస్ జగన్ బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని జప్తు చేసింది.

**ప్రజల వద్దకు వెళ్లకుండా అడ్డుకునే కుట్రే...**

వైయస్ జగన్ పట్ల వెల్లువెత్తుతున్న విశేష ప్రజాదరణను తట్టుకోలేకే చంద్రబాబు ప్రభుత్వం ఈ కుతంత్రాలు పన్నుతోంది. ఆయన ఎంత విస్తృతంగా పర్యటిస్తే... తమ ప్రభుత్వ వైఫల్యాలు అంతగా వెలుగులోకి వస్తాయన్నది టీడీపీ పెద్దల భయం!

## జగన్నాథ స్వామి రథోత్సవం

# పోస్టర్ ఆవిష్కరణ



**అనకాపల్లి, పెనపవర్, జూన్ 25:** దిబ్బవీధి లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ సుభద్ర బలరామ సహిత జగన్నాధస్వామి రథోత్సవం పోస్టర్ ఆవిష్కరణ దేవాలయ ప్రాంగణంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బీమరశెట్టి రాంకీ చేతుల మీదుగా జరిగింది. స్వామివారిని దర్శించుకున్న రాంకీ పోస్టర్ ఆవిష్కరించారు. దేవాలయ ప్రాంగనాన్ని పరిశీలించి రథాన్ని పరిశీలించి రథోత్సవనికి కావాల్సిన ఏర్పాట్లు, బందోబస్తూ అంశాలపై చైర్మన్ ధర్మకర్తలకు తగిన సూచనలు చేసారు. అనంతరం స్థానిక గూడ్స్ రోడ్డు దగ్గర ఉన్న ఇంద్రజమున హాలును కూడా పరిశీలించి అక్కడ దర్శనర్థం విచ్చేసే భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూ లైన్ ఏర్పాట్లు, వి. ఐ. పి దర్శనం కోసం ఏర్పాటు చేసిన ద్వారం ఉత్సవ సమయంలో జరుగు సాంస్కృతిక కార్యక్రమలపై నిర్వాహకులను అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేసారు, భక్తుల వాహనాల పార్కింగ్ చేసేందుకు కూడా ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఉత్సవం ముగింపు వరకు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు ప్రతిష్టత్మకంగా నిర్వహించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ధర్మకర్త లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# తన ఉనికిని కాపాడుకునేందుకే జగన్ పర్యటనలు -వైయస్ షర్మిల










**చీరాల,పెన్ పవర్,జూన్25**

చీరాలలో వైఎస్ షర్మిల బుధవారం పర్యటించారు .ఈసందర్భంగా చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో స్థానిక బేపాస్ రోడ్డు నుంచి చీరాల పట్టణంలోని ప్రధాన కూడలి ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నేతలు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని ,,,వైఎస్ షర్మిల కు భారీ ర్యాలీతో ఘనా స్వాగతం పలికారు .స్థానిక ముక్కోణం పార్కు కూడలిలోని డా"బిఆర్ అంబేద్కర్ ,మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ తో పాటుగా దివంగత నేత డా"వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పూలమాలలు వేసి ఘనా నివాళుర్పించారు .అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులూ ,కార్యకర్తలతో పార్టీ బలోపితం పై సమావేశం నిర్వహించారు .ఈసందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్ తన ఉనికిని కాపాడుకునేందుకే పర్యటనలు, బలప్రదర్శనలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని మోదీ పాదాల వద్దకు చేరి అప్పట్లో కేంద్రం అమలు చేసిన ప్రతి బిల్లుకూ మద్దతు తెలిపారని, రాష్ట్ర సంపదను అదానీ, అంబానీలకు దోచిపెట్టారని ఆరోపించారు.ఇప్పుడు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రాష్ట్రానికి ఎలాంటి మేలు జరగడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టును 45 అడుగుల ఎత్తు కట్టాల్సి ఉన్నా కేంద్రం 41 అడుగులే కడతామంటూ పార్లమెంట్‌లో తీర్మానం చేసినా ఒక్క ఎంపీ కూడా దీన్ని ప్రశ్నించలేదని నిలదీశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో బీజేపీ మోసం చేసిందని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించక పోవటం సరికాదని పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ అమలులోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, యువతకు ఉద్యోగ భృతి కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు వాటిని విస్మరించారని అన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల, వేటపాలెం జడ్పిటిసి సభ్యురాలు,కార్యకర్తలు నాయకులు ఆమంచి అభిమానులు పాల్గొన్నారు.

## గుంటూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో శ్రీ కన్వెన్షన్ హాల్ వేదిక కానుంది

### ఎమ్మెల్యే నసీర్ ఎమ్మెల్యే గల్లా మాధవి




**పెన్ పవర్, గుంటూరు, జూన్. 25**

ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు, హోం మంత్రి అనిత తో కలిసి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ సదుపాయాలు, మరియు కార్యక్రమ ప్రాంగణాన్ని పరిశీలించిన గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఎమ్మెల్యే గల్లా మాధవి.ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం తరఫున హోం మంత్రి హృదయపూర్వక స్వాగతం తెలపడం జరిగింది.గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి ఆహ్వానం మేరకు గుంటూరులోని వారి నివాసానికి విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత . వారి అభిమానానికి ముగ్ధులయ్యారు.

## జనసేన ఆధ్వర్యంలో పట్టణంలోనీ 26వ వార్డులో వృద్ధురాలికి చేయూత



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 25:**

చిలకలూరిపేట: పట్టణంలోని 26వ వార్డులో తిరుపతమ్మ గుడిలో సేవ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఒక వృద్ధురాలి కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచింది జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ పేరు మీద తమ సొంత నిధులతో జనసేన నాయకులు బియ్యం, నిత్యావసర వస్తువులు, మరియు ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన యువనాయకులు మండలనేని చరణ్ తేజ పేరు మీద చేపట్టిన రెండో సేవా కార్యక్రమం అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో 26వ వార్డు జనసేన నాయకులు పీఎస్ఆర్, మీసాల రాజు, మీసాల లక్ష్మణ్, ఉపేంద్ర, బొంతు రామారావు, సంతు తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జీవితానికి హాయ్ చెప్పండి

### మత్తు పదార్థాలకు నో చెప్పండి -సిడిపిఓ ఝాన్సీ పిలుపు

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 25**

పీఎం ముక్తి భారత్ పిలుపు మేరకు మండలంలోని బి బి హెచ్ జూనియర్ కాలేజీ, జడ్పీ గర్ల్స్ హై స్కూల్, దేశాయిపేట జడ్పీ హైస్కూల్లో బుధవారం మత్తు పదార్థాలు వాడకూడదని , వాటి వల్ల కలిగే అనర్థాలనుతెలియజేస్తూ వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డి ఝాన్సీ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతుగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు రహిత, ఆరోగ్యవంతమైన, బలమైన భారత్ నిర్మించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జీవితానికి హాయ్ చెప్పండి -మత్తు పదార్థాలకు నో చెప్పండి అనివిద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.



# ఎమర్జెన్సీ డే,సెమినార్? 'అత్యవసర పరిస్థితి, విధించిన చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు

## బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 25.**

టుబాకో బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ మాట్లాడుతూ ఏమర్జెన్సీ డే అంటే నే చీకటి రోజని మన హృదయాలకి గాయపడిన రోజు. ఒక వ్యక్తి తన అధికారాన్ని కాపాడుకునేందుకు ప్రకటించిన ఎమర్జెన్సీ దేశ చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశ చరిత్రలోనే ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం. కాంగ్రెస్ పాలనలో ఇందిరాగాంధీ 1975 జూన్ 25న ప్రకటించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్య ఆత్మపై దాడి చేసిందని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ నియమాలను ఉల్లంఘించి అత్యవసర పరిస్థితిని అమలు చేసింది. పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాసింది. వేలాది మంది ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేసి, మీడియాపై సెన్సార్‌షిప్ విధించింది. రాజకీయ విమర్శలను కిరాతకంగా అణచివేసింది. ఎమర్జెన్సీలాంటి కఠిన పరిస్థితుల్లోనూ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు నివాళులు అర్పిస్తున్నాను. జాతీయవాదం, పౌర హక్కుల విలువలపై ఆధారపడిన భారతీయ జనతా పార్టీ. ఎమర్జెన్సీ తర్వాత ప్రజల నిజమైన గొంతుగా ఎదిగింది అని అన్నారు. భారతదేశ స్వతంత్ర సమర వీరుల కలలన్నీ కల్లలైపోయాయి. అనేక మంది త్యాగల ఫలితంగా సాదించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం పై నీలి నీడలు కమ్ముకున్నాయి. దేశ ప్రజలు స్వతంత్ర భారతదేశంలో మరోసారి పోరాటం జరపవలసిన అవసరం ఏర్పడింది. 1971 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఇందిరాగాంధీ ఉత్తరప్రదేశ్లోని రాయభరేలి నియోజకవర్గం నుండి పార్లమెంటుకు ఎన్నికయింది. అయితే ఆఎన్నికలలో ఇందిరాగాంధీ అక్రమాలకు పాల్పడినందుకు ఆమె ఎన్నిక చెల్లదంటూ అలహాబాద్ కోర్ట్ తీర్పునిచ్చింది. ఇందిరా గాంధీ నియంతృత్వానికి కలిగిన తొలి అఘాతమిది. ఇందిరాగాంధీ అధికార వ్యామోహంతో రాజీనామా చేయడానికి అంగీకరించలేదు. ఒకసారి పదవినుంచి వైదొలిగితే మళ్ళీ అధికారం వస్తుందని నమ్మకం లేక రాజ్యాంగాన్ని ఉల్లంఘించి అత్యవసర పరిస్థితి ఏమర్జెన్సీ తీసుకువచ్చి దేశంలో సమస్యలకు మూల కారణంగా తయారయింది అని అన్నారు. ఈఎమర్జెన్సీ విషయాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని యువతకు తెలియ జేయడమైనది. బిజెపి హెడ్ క్వార్టర్ ఇంచార్జి మకుటం శివ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రి గా విధించిన ఎమర్జెన్సీ రోజులను చీకటి రోజులుగా అభివర్ణించారు. ఒక వ్యక్తి యొక్క నియంతృత్వ పోకడలకు అధికార దాహానికి ఎమర్జెన్సీ ఒక నిదర్శనమన్నారు. నేటి యువతరం చరిత్రని తెలుసుకొని గతంలో జరిగినటువంటి తప్పులను భవిష్యత్తులో జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అందుకోసం చరిత్రని తప్పనిసరిగా తెలుసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఎమర్జెన్సీ జరిగి 50 ఏళ్ళు అవుతున్నా ఆయొక్క భయంకరమైన పరిస్థితులు తలుచుకుంటే ఇప్పటికీ భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. దేశంలో రాజ్యాంగం ప్రవేశపెట్టిన 25 సంవత్సరాలలోనే రాజ్యాంగం యొక్క హత్య ఈదేశంలో ఇందిరాగాంధీ చేతుల మీదుగా జరిగిందని ఎమర్జెన్సీ సమయంలో ఎంతోమందిని అరెస్టులు చేస్తుండగా ఎందరో నాయకులు అజ్ఞాతంలో ఉండి ఉద్యమాన్ని కొనసాగించారని, ఎమర్జెన్సీ రోజుల్లో ఆర్ఎస్ఎస్ పై బ్యాన్ విధించినప్పటికీ స్వయం సేవకులు అందరూ అజ్ఞాతంలో ఉంటూ దేశంలో ఉద్యమాన్ని ఉధృతంగా నడిపారని ఎందరో స్వయం సేవకులు కుటుంబాన్ని సైతం త్యాగం చేసి, సమాజం కోసం ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఎమర్జెన్సీ సంఘటన గురించి తెలుసుకోవాల్సిన అవసరం విద్యార్థులకు ఉందన్నారు. ఈసమావేశానంతరం ఆనాడు ఎమర్జెన్సీలో అరెస్టు అయి జైలు కు వెళ్లిన వారిలో కిడాంబి దేవరాజన్, కోటా బ్రహ్మం, భక్తవత్సల రావు లను సన్మానించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ జూపూడి రంగరాజు, మాస్టర్ మైండ్స్ అధినేత మట్టుపల్లి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, కార్యక్రమ కో-కన్వీనర్స్ మార్తా నరేంద్ర, కోట శ్రీనివాస్, నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, రాచుమల్లు భాస్కర్, తాడువాయి రామకృష్ణ, మండల అధ్యక్షులు బెహరా గాయత్రి, మల్లాల లక్ష్మణ్ గౌడ్, వక్కలగడ్డ తిరుమలరావు, తంగా లక్ష్మణ్ రావు, జిల్లా నాయకులు బజరంగ్ రామకృష్ణ, దర్శనపు శ్రీనివాస్, దారా అంబేద్కర్, ఈమని మాధవరెడ్డి, దేసు సత్యన్నారాయణ, యస్వంత్, సురేష్ జైన్, షేక్ సాంబశివ రావు, లక్ష్మీ కుమారి, అనురాధ, శారద, బాబురావు, అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజీ ఆకే.రవి కృష్ణ మరియు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ " సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించున్న "వాకథాన్"





**పెన్ పవర్, గుంటూరు, జూన్. 25**

అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా "ఈగల్ " - మాదక ద్రవ్యాల నివారణ ప్రత్యేక పోలీస్ విభాగం. ఐజీ ఆకే.రవి కృష్ణ మరియు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ " సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించున్న "వాకథాన్" కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి.అనిత .మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఈ "వాకథాన్" కార్యక్రమం గుంటూరు నగరం, అమరావతి రోడ్డులోని ఫీవర్ ఆస్పత్రి సెంటర్ నుంచి చిల్లీస్ సెంటర్ వరకు జరనున్నది. ఈ అవగాహన ర్యాలీలో ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు పలువురు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలతో కలసి స్వయంగా పాల్గొనడం జరుగుతుంది. అనంతరం శ్రీ కన్వెన్షన్ లో విద్యార్థులు, యువతతో జరిగే ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో శ్రీ కన్వెన్షన్ మరియు ఇతర ప్రాంతాల్లో పోలీస్ అధికారులు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హోంమంత్రి తగిన ఆదేశాలివ్వడం జరిగింది. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తును, అవగాహన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను చేసినట్టు తెలిపిన ఈగల్ ఐజీ ఆకే. రవికృష్ణ , గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ . ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఈగల్ ఎస్పీ నగేష్ , పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మత్తు,మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించిన కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం.

## ప్రపంచంలో విద్య ఒక్కటే శక్తివంతమైన ఆయుధం.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 25**

జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నేటి యువత క్షణికమైన మత్తు కోసం విషపూరితమైన మత్తు మాదకద్రవ్యాల వినియోగం కారణంగా జరిగే నష్టాలు కుటుంబపరంగా, సమాజపరంగా ఎదుర్కొనే దుష్పరిణామాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు పలు అంశాలు పై చర్చించారు. ట్రాఫిక్ రూల్స్ సైబర్ క్రైమ్ (1930) పోక్సో యాక్ట్ , గుడ్ టచ్ మరియు బాడ్ టచ్ విషయాలపై క్లుప్తంగా వివరించారు. మత్తు మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని అవి అలవాటు చేసుకున్న వారి జీవితాలు నాశనం అయ్యాయి. మత్తుకి అలవాటు పడితే మెదడు పని చేయడం మనేస్తుందని విద్యార్థులు వాటిపై అవగాహన చేసుకొని మరికొందరికి తెలియజేయడం ద్వారా నిర్మలన సులువు అవుతుంది. మీరు నిర్మలనలో భాగస్వాములు అయి బాధ్యత గల పౌరులు అవుతారు. ఇంటి దగ్గర నుండి బయలుదేరి స్కూల్ కి వచ్చే మార్గంలో అనేకమైన వాహనాల మధ్య ప్రయాణం చేయాల్సి



ఉంటుంది. మార్గానికి ఎడమవైపు రావాలని.. మీరే కాకుండా మీతో మీ కుటుంబ సభ్యులకు కూడా హెల్మెట్ ధరించేలా చూడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల వినియోగించే సమయంలో వాటికి సంబంధించిన సమాచారం గానీ, వ్యక్తిగత వివరాలు గానీ ఎవరికి షేర్ చేయకూడదని, వివరాలన్నీ గోప్యంగా ఉంచుకోవాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మీ యొక్క అకౌంట్లో డబ్బు వ్యక్తిగత విషయాలు దోచుకునేందుకు అనేకమైన మార్గాలలో తమను చేరుకుంటారని వ్యక్తిగత సమాచారాన్ని ఓటీపీ పాస్వర్డ్



తెలియని ఫోన్ నెంబర్ నుంచి వచ్చే లింక్స్ ఓపెన్ చేయకూడదు ఫైల్స్ వంటివి ఓపెన్ చేయకూడదు ఎవరికీ పంచుకోకూడదని గోప్యంగా ఉంచుకోవాలని తెలిపారు. పోకసో చట్టం గురించి గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించినారు. పాఠశాల నుండి అన్ని విషయాల మీద అవగాహన చేసుకొని చురుకుగా ఉండాలి. ఇప్పటి నుండి చదువు మీద మక్కువ, కష్టపడితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అని సూచించారు. విద్య ఉంటే ఏదైనా సాధించవచ్చు.

## గ్రామ సర్వేయర్లు తహసీల్దార్ కి వినతి.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 25**

పెడన మండల పరిధిలోని గ్రామ సర్వేయర్ ఉద్యోగులు తమను సొంత మండలాలకు కాకుండా ఇతర మండలాలకు బదిలీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రేషనలైజేషన్‌ను రద్దు చేసి, ప్రమోషన్లు కల్పించాలని, జీవో. నెంబర్.5 సవరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సొంత మండలాల్లోనే ట్రాన్సఫర్ ఇవ్వాలని కోరుతూ ఇంచార్జ్ తహసీల్దార్ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.



# గవర్నర్ అఫ్ అబ్దుల్ నజీర్ కు ఘన స్వాగతం పలికిన విశ్వవిద్యాలయ అధికారులు







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,25:**

బుధవారం మధ్యాహ్నం నగరంలోని కృష్ణ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కు విశ్వవిద్యాలయంలో ఘనంగా స్వాగతం లభించింది. తొలుత రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయం ఫుడ్ కోర్ట్ ప్రాంగణానికి చేరుకోగా రాష్ట్ర మానవ వనరులు అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఆర్.టి.జి మంత్రివర్యులు నారా లోకేష్, రాష్ట్ర కార్మికులు బాయిలర్లు కర్మాగారాలు బీమా వైద్య సేవల శాఖ మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, 3.20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఫుడ్ కోర్ట్ ను మంత్రులతో కలిసి ప్రారంభించారు. తదుపరి రాష్ట్ర గవర్నర్ వైయస్సార్ పరిపాలన భవనంలోని ఉపకులపతి ఛాంబర్ లో కార్యనిర్వాహక మండలి సభ్యులతో సమావేశం నిర్వహించారు. తదనంతరం రాష్ట్ర గవర్నర్ కార్యనిర్వాహక మండలి సభ్యులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. అక్కడినుండి రాష్ట్ర







గవర్నర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ బ్లాకు చేరుకుని పోలీసు బ్యాండ్ మేళంతో స్నాతకోత్సవం జరిగే అల్లూరి సీతారామరాజు ఆడిటోరియం కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి హరిజవహర్లాల్, సంయుక్త కార్యదర్శి సూర్య ప్రకాష్, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ అదనపు ఎస్పీలు వివి నాయుడు సత్యనారాయణ, మంత్రి లోకేష్ ఓ ఎస్ డి రమణ, ఆర్ డి ఓ కే స్వాతి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మరణ వార్త ఎంతో బాధించింది..!

**-మస్తాన్ వలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ..!**



**మాచర్ల: జూన్ 25 బుధవారం (పెన్ పవర్ న్యూస్)**

పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ వలి( 70 ), ఆయన కుమారుడు షేక్ జాకీర్( 35 ) లు అనారోగ్యంతో ఒకే రోజు మృతి చెందారన్న వార్త తన మనసును ఎంతగానో కలచివేసిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని సవేరా లాడ్జి వీధిలో నివాసం ఉంటున్న మస్తాన్ వలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జూలకంటి, ఆయన తనయుడు గౌతమ్ రెడ్డి, కూటమి పార్టీల పెద్దలు పరామర్శించారు. ఇంటి పెద్దను, ఎదిగిన కుమారుడిని ఒకే రోజు కొల్పోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం వారి కుటుంబానికి ఎమ్మెల్యే జూలకంటి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాచర్ల పట్టణ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మర్యాదపూర్వకముగా కలిసిన పెడన శాసనసభ్యులు





స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,మచిలీపట్నం, జూన్, 25:

మచిలీపట్నం కృష్ణ యూనివర్సిటీలో జరుగుతున్న కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం విచ్చేశారు. ఆయనను కృష్ణాజిల్లాలోని శాసనసభ్యులు కాకిత కృష్ణ ప్రసాద్,వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు తో పాటు పలువురు శాసనసభ్యులు సీనియర్ టిడిపి నాయకులు తదితరులు గవర్నర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## వాహనాల తనిఖీ చేసిన ఎస్సై





**వేటపాలెం, పెన్ పవర్ ,జూన్ 25 :**

మండల కేంద్రంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద బుధవారం వేటపాలెం ఎస్సై జనార్ధన్ వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు, వాహన సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించడం జరిగింది అన్నారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహన సంబంధిత సరైన ధృవపత్రాలు లేకుంటే వారికి చలానా విధించబడినని హెచ్చరించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం చేయటానికి పోలీస్ స్టేషన్ కు 112 బైక్ కేటాయించడం జరిగిందని తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో ఇరుకైన వీధుల్లో అత్యవసర పరిస్థితుల్లో చేరుకోవడానికి ఈ బైక్ ఎంతో ఉపయోగం అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించిన ప్రత్తిపాటి

**శ్రీ కృష్ణదేవరాయ విద్యాభివృద్ధి కమిటీ, ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థలు కాపు, తెలగ, బలిజ, తూర్పుకాపు వర్గాల పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం : ప్రత్తిపాటి.**

**కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతుంది : ప్రత్తిపాటి.**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 25:**



చిలకలూరిపేట: కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే ఆంధ్రప్రదేశ్ దేశం గర్వించేలా అభివృద్ధి చెందుతుందని, అప్పుడే ప్రజలకు ఎనలేని మేలు జరుగుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయ విద్యాభివృద్ధి కమిటీ, ఆంధ్ర ప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు, తెలగ, బలిజ, తూర్పుకాపు వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం, పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. కూటమిపార్టీల కలయిక రాష్ట్రప్రజలకు స్వేచ్ఛా సంతోషాలు తీసుకొచ్చిందన్న ప్రత్తిపాటి, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 67 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కోసం ఒకేరోజు 8,700కోట్లు తల్లుల ఖాతాల్లో జమచేసిన ఘనత చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లకే దక్కుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పినట్టు ఐక్యతే మనందరి బలమని, ఆయనలానే మిగతా నాయకులు కూడా విశాల దృక్పథంతో ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. గత ప్రభుత్వం ప్రజలు.. నాయకులతో పాటు, సామాజిక వేత్తలు. స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల్ని కూడా తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని ప్రత్తిపాటి చెప్పారు. తమ వర్గాల్లోని పేద విద్యార్థుల్ని ప్రోత్సహిస్తూ, వారికి అండగా నిలుస్తున్న శ్రీ కృష్ణదేవరాయ విద్యాభివృద్ధి కమిటీ, ఏపీ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు, సభ్యుల్ని ప్రత్యక్షంగా అభినందిస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. పదోతరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన పేద విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించి ఉన్నత చదువుల దిశగా వారిని ప్రోత్సహించడం మంచి నిర్ణయమని ప్రత్తిపాటి కొనియాడారు. కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, తోట బ్రాహ్మస్వాములు, మిరియాల రత్నా కుమారి, రాయల శ్రీనివాస్, బత్తినేని శ్రీనివాసరావు, రావు సుబ్రమణ్యం, చెన్నకేశవుల రమేష్, బలిశెట్టి విజయ్ కుమార్, అంకిరెడ్డి రమేష్ తదితరులున్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేటకు 24 అవార్డులు

**క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ సేవా, సంక్షేమ కార్యక్రమాలకు గుర్తింపు**

**క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజినికి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డ్ తో పాటు ఎక్సల్లెంట్ సర్వీసు అవార్డ్**




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 25:**

చిలకలూరిపేట: స్నేహం, సేవా అనే దృక్పథంతో ఇన్నర్‌వీల్ క్లబ్ పని చేస్తుందని, ఆ దిశగానే ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. 2024-25 సంవత్సరానికి ఇన్నర్‌వీల్ ఆఫ్ చిలకలూరిపేట క్లబ్ కి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డ్ ,ఎక్సలెంట్ సర్వీసు అవార్డ్ తో పాటు మొత్తం 24 అవార్డ్స్ అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రికగ్నజేషన్ అవార్డ్స్ సెలబ్రేషన్ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 315 చైర్మన్ ప్రేమలత చేతుల మీదుగా ఈ అవార్డులు పొందారు. సంవత్సర కాలంగా చేపట్టిన 103 వివిధ సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ, అవార్డులతో పాటుగా ప్రశంసా ప్రతాలను కూడా అందజేశారు. క్లబ్ ట్రెజరర్ పి రమాదేవి కి కూడా సెలెబ్రేట్ స్టార్ ట్రెజరర్ అవార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ సంవత్స కాలంగా ఇన్నర్‌వీల్ క్లబ్ తరుపున విజయవాడ వరదల సమయంలో సాయం, విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, వృద్ధులకు చేయూత, బాలికా విద్యకు ప్రధాన్యత నిస్తూ స్కాలర్‌షిప్‌ల అందజేత, ఉచిత వైద్య శిబిరాలు, ట్రైసైకిళ్ల పంపిణి, కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, ట్రాన్స్‌జెండర్లకు చేయూత, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రభుత్వాసుపత్రిలో తాగునీటి సదుపాయం తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. దాతలు, క్లబ్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. తనతో పాటు అవార్డులను స్వీకరించటానికి తనతో పాటు డిస్ట్రిక్ట్ చైర్మన్ కోలా విజయలక్ష్మి ,సెక్రటరీ జయలక్ష్మి అవార్డుల కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజినిని అభినందించారు.

## కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం..!

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**వెల్దుర్తి: జూన్ 25 బుధవారం (పెన్ పవర్ న్యూస్)**

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కారంపూడి మండలం, ఒప్పిచర్ల కు చెందిన టీడీపీ కార్యకర్త కోట కోటయ్య మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న కోటయ్య కుటుంబ సభ్యులకు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి ప్రమాద భీమా రూ. 5 లక్షల నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల కష్టాలను ఎరిగి, నిత్యం వారి అభ్యున్నతి కోసం పార్టీ అధినేత చంద్రబాబు పరితపిస్తూ ఉంటారని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను ఆపత్కాలంలో భీమా ద్వారా ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కొల్పొయిన కుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా కొంతమేరకు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు: పోట్ల నరసింహారావు



కారంపూడి : జూన్ 25 (పెన్ పవర్ న్యూస్)

కారంపూడి మండలంలో నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని పోట్ల. నరసింహారావు తెలిపారు. మండల వ్యవసాయాధికారి పోట్ల. నరసింహారావు ఈ సందర్భంగా పట్టణంలోని పలు విత్తన షాప్ లను తనిఖీ చేపట్టారు. విత్తన నిల్వలు బిల్లు, పుస్తకాలు, కొనుగోలు మరియు అమ్మకాల రసీదులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అనుమతి లేని ప్రత్తి విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. గరిష్ట ధర కంటే అధిక రేట్లకు అమ్మితే రైతులు మండల వ్యవసాయాధికారికి తెలియజేయాలని కోరారు . రైతులు తప్పని సరిగా షాపుల నుండి కొన్న విత్తనాలకు సంభందిచిన బిల్లులు తీసుకొని, భద్రపరచు కోవాలని చెప్పారు. విత్తన దుఖానాదారులు వారికి వొచ్చిన విత్తనాల కు సంభందించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మండల వ్యవసాయాధికారికి తెలియజేయలని తెలిపారు. ఎక్కడైనా అనధికారికంగా విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే, రైతులు ఆ సమాచారాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారికి వెంటనే తెలియజేయాలని కోరారు. మండల వ్యవసాయాధికారి మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎల్లప్పుడూ అదుబాటులో ఉంటామని తెలియజేశారు.

# అనిల్ అంబానీ దూకుడు.. డిఫెన్స్ రంగంలో మరో డీల్, దూసుకుపోతున్న స్టాక్ అదే..



**హైదరాబాద్ పెన్ పవర్:** అనిల్ అంబానీ ఒకప్పుడు డిఫెన్స్ రంగంలోకి అడుగుపెట్టాలని తీసుకున్న నిర్ణయం ఇన్నాళ్లకు ఫలవంతంగా మారుతోంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు వ్యాపార ప్రపంచంతో కొంత దూరం మెయింటెన్ చేసిన అనిల్ అంబానీ దివాలా తర్వాత సెకెండ్ ఇన్నింగ్స్ మాత్రం సరైన దారిలో ఆడుతున్నారని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్ ఫ్రాకి అనుబంధ సంస్థ రూ.600 కోట్ల విలువైన రక్షణ రంగ డీల్ కుదుర్చుకుంది. దీంతో రిలయన్స్ ఇన్ ఫ్రా కంపెనీ షేర్లు నేడు 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి ఒక్కోటి రూ.404.05 స్థాయికి చేరుకున్నాయి. చాలా కాలంగా అనిల్ అంబానీ డిఫెన్స్ రంగంలో కొనసాగిస్తున్న విజయ పరంపర రిలయన్స్ ఇన్ ఫ్రా షేర్లను క్రమంగా పెంచుతోంది.డీల్ వివరాలను పరిశీలిస్తే.. రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ తన రక్షణ అనుబంధ సంస్థ రిలయన్స్ డిఫెన్స్, ప్రముఖ జర్మన్ రక్షణ తయారీదారు రీన్‌మెటాల్ నుంచి రూ.600 కోట్ల విలువైన ఆర్డర్‌ను అందుకున్నట్లు ప్రకటించింది. దీంతో అనిల్ అంబానీ సంస్థ పేరు మరోసారి వార్తల్లో ప్రధానంగా నిలిచింది.

# CBSE కీలక నిర్ణయం:10వ తరగతి బోర్డు పరీక్షలు ఏడాదికి రెండుసార్లు.. 2026 నుంచి అమలు




**హైదరాబాద్ పెన్ పవర్:** సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE) కీలక నిర్ణయం తీసుకుంది. 10వ తరగతి బోర్డు పరీక్షలు ఏడాదికి రెండుసార్లు నిర్వహించాలని నిర్ణయించింది.2026 విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించి వారికి మెరుగైన అవకాశాలను కల్పించడం దీని ప్రధాన లక్ష్యం. ఈ నిర్ణయం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (NEP) 2020 సిఫార్సులకు అనుగుణంగా తీసుకున్నారు. 2026 విద్యా సంవత్సరం నుంచి ఈ కొత్త విధానం అమలులోకి వస్తుంది. మొదటి దశ పరీక్షలు సాధారణంగా ఫిబ్రవరిలో జరుగుతాయి. రెండవ దశ పరీక్షలు మే నెలలో నిర్వహిస్తారు. విద్యార్థులు మొదటి దశ పరీక్షలకు హాజరు కావడం తప్పనిసరి. రెండవ దశ పరీక్షలకు హాజరు కావడం విద్యార్థుల ఐచ్ఛికం. విద్యార్థులు తమ మార్కులను పెంచుకునేందుకు లేదా మొదటి దశలో ఉత్తీర్ణత సాధించని వారు ఈ పరీక్షలకు హాజరు కావచ్చు. విద్యార్థులు రెండు పరీక్షలకు హాజరైనట్లయితే వారి అత్యుత్తమ స్కోరును తుది ఫలితాల కోసం పరిగణనలోకి తీసుకుంటారు. ఇది %జీజుజు% మెయిన్ పరీక్షల విధానాన్ని పోలి ఉంటుంది. పేపర్ వ్యాల్యూవేషన్.. విద్యాసెషన్ లో ఏడాదికి ఒకేసారి మాత్రమే వ్యాల్యూవేషన్ ఉంటుంది. విద్యార్థులపై బోర్డు పరీక్షల ఒత్తిడిని తగ్గించడం..వారికి అదనపు అవకాశం కల్పించడం..నేర్చుకునే వాతావరణాన్ని మరింత అనుకూలంగా మార్చడం లక్ష్యంగా ఈ విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. ఈ మార్పుతో విద్యార్థులు ఒకే పరీక్షా ఫలితంపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా తమ సామర్థ్యాన్ని నిరూపించుకునేందుకు రెండు అవకాశాలను పొందుతారు.పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ ఏడాదికి రెండు సార్లు నిర్వహించేందుకు ఫిబ్రవరిలోనే CBSE ముసాయిదా నిబంధనలను ప్రకటించింది. వీటిని విద్యార్థులు, పేరెంట్స్ అభిప్రాయం కోసం అందుబాటులో ఉంచారు. విద్యార్థులపై భారం తగ్గించేందుకు విద్యార్థులందరు ఏదైనా విద్యా సంవత్సరంలో రెండుసార్లు పరీక్షలు రాసుకునేందుకు అనుమతించాలని కొత్త జాతీయ విద్యావిధానం(NEP) సిఫార్సు చేసింది.

# అమెరికాను తాకగలిగే మిస్సైల్స్ తయారీలో పాక్... ట్రంప్ ఎక్కడ?



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ తో శత్రుత్వం ప్రమాదం.. స్నేహం ప్రాణాంతకం అనేది నానుడి! ఈ విషయం ట్రంప్ కి తెలియంది కాదు. అయినప్పటికీ ఇరాన్ యుద్ధంలో అవసరం పడుతుందేమోనని భావించి ఐ లవ్ యూ అని అనేశారు! కట్ చేస్తే... అమెరికాలోని పలు లక్ష్యాలను తాకగలిగే సామర్థ్యం ఉన్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను ఆ దేశం రహస్యంగా అభివృద్ధి చేస్తోందని తెలుస్తోంది.అవును... ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను పాకిస్థాన్ రహస్యంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు వాషింగ్టన్ లోని నిఘా సంస్థలు ఈ విషయాన్ని వెల్లడించాయి. వీటికి 5,500 కి.మీ. కంటే ఎక్కువదూరం ఉన్న లక్ష్యాలను ఛేదించగలిగే సామర్థ్యం ఉంటుందని అంటున్నారు. దీంతో.. ఈ విషయం ఒక్కసారిగా సంచలనంగా మారింది.ఈ నేపథ్యంలో తాజాగా యూఎస్ నిఘా సంస్థలు రూపొందించిన నివేదికల ప్రకారం... పాకిస్థాన్ లోని ఉగ్రసంస్థలే లక్ష్యంగా భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత.. చైనా సహాయంతో తమ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవాలని ఇస్లామాబాద్ భావించింది. అందుకు అనుగుణంగానే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను రహస్యంగా అభివృద్ధి చేస్తోంది.ఇవి అమెరికాలోని పలు లక్ష్యాలను తాకగలిగే సామర్థ్యం కలిగి ఉంటాయి. అయితే... అలాంటి ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను పాకిస్థాన్ అభివృద్ధి చేయాలని గానీ, కొనుగోలు చేయాలని గానీ ప్రయత్నిస్తే.. ఆ దేశాన్ని అణ్వాయుధ ప్రత్యర్థిగా గుర్తిస్తామని అమెరికాకు చెందిన అధికారులు పేర్కొన్నట్లు ఆ నివేదికలో వెల్లడించింది.ఇదే సమయంలో... అమెరికాకు ముప్పును కలిగించేలా లేదా అణ్వాయుధాలు కలిగిఉన్న ఏ దేశాన్ని అయినా అగ్రరాజ్యం తన ప్రత్యర్థిగా ప్రకటిస్తుందని ఆ నివేదిక తెలిపింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రష్యా, చైనా, ఉత్తర కొరియాలను అమెరికా శత్రువులుగా పరిగణిస్తోందని వెల్లడించింది. దీంతో.. పాకిస్థాన్ వ్యవహారానికి సంబంధించిన విషయం సంచలనంగా మారింది.కాగా... కొంతకాలంగా పాకిస్థాన్ స్వల్ప, మధ్యస్థ శ్రేణి క్షిపణులను అభివృద్ధి చేయడంపై దృష్టిసారించిందని చెబుతున్నారు. అయితే.. ఇప్పటివరకూ ఆ దేశం దగ్గర ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు లేవు. ఈ క్రమంలో... గతేడాది పాకిస్థాన్ లాంగ్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి అమెరికా పలు ఆంక్షలు పెట్టింది.ఇదే సమయంలో... ఈ క్షిపణి కార్యక్రమాన్ని పర్యవేక్షించే ప్రభుత్వ యాజమాన్యంలోని రక్షణ సంస్థ నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్, మరో మూడు సంస్థలతోను అమెరికన్ సంస్థలు వ్యాపారం చేయకుండా నిషేధించింది. అటువంటి మిస్సైల్స్ ను పాక్ తయారుచేయడం తమకు ముప్పేనని తెలిపింది. అయితే, ఈ నిషేధంపై అప్పట్లో పాకిస్థాన్ పలు విమర్శలు చేసింది.ఈ నేపథ్యంలో తాజాగా రహస్యంగా న్యూక్లియర్ బాలిస్టిక్ మిసైళ్ల తయారీని పాకిస్థాన్ మొదలుపెట్టిందని వాషింగ్టన్ లోని నిఘా సంస్థలు పేర్కొనడంతో.. దీనిపై వైట్ హౌస్ ఎలా స్పందిస్తుందనేది ఆసక్తిగా మారింది.

# చైనా గబ్బిలాల్లో ప్రాణాంతక 20 వైరస్‌లు : వీటిలో రెండు కోవిడ్ కంటే ప్రమాదకరం



**హైదరాబాద్ పెన్ పవర్:** చైనాలోని గబ్బిలాల్లో కొత్తగా 20 ప్రాణాంతకమైన వైరస్‌లను కనుగొన్నారు శాస్త్రవేత్తలు. చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లోని గబ్బిలాలలో ఈ కొత్త వైరస్‌లను శాస్త్రవేత్తలు కనుగొన్నట్లు ఒక కొత్త అధ్యయనం తెలిపింది. మొత్తం 22 రకాల వైరస్‌లను గుర్తించగా వీటిలో 20 వైరస్‌లు గతంలో ఎన్నడూ చూడనివి.

కొత్తగా కనుగొనబడిన వైరస్‌లలో రెండు హేనిపావైరస్‌లు ఉన్నాయి.ఈ వైరస్‌లలో ప్రాణాంతక రెండు హెంద్రా ,నిపా వైరస్‌లకు జన్యుపరంగా దగ్గరి పోలికలున్నాయి. ఇవి గతంలో మానవులు, జంతువులలో తీవ్రమైన వ్యాధుల వ్యాప్తికి కారణమయ్యాయి.

**ఈ వైరస్ లంటే ఎందుకు అంత భయం?**

ఈ కొత్త హేనిపావైరస్‌లు ఎక్కువగా గబ్బిలాల కిడ్నీలలో గుర్తించారు శాస్త్రవేత్తలు. కిడ్నీలు మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి కాబట్టి గబ్బిలాలు మూత్ర విసర్జన చేసినప్పుడు అవి పండ్లు లేదా నీటిని కలుషితం చేసే అవకాశం ఉంది. ఈ కలుషితమైన వాటిని మనుషులు లేదా ఇతర జంతువులు తీసుకుంటే వారికి వైరస్ సోకే ప్రమాదం ఉంది.ఈ గబ్బిలాలు పండ్ల తోటలు, గ్రామాల సమీపంలో నివసించాయి. ఇది మనుషులు ,జంతువులకు వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని పెంచుతుందని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

చైనాలోని యునాన్ ప్రావిన్స్ లో ఈ పరిశోధనలు జరిగాయి. పీర్-రివ్యూడ్ జర్నల్ PLOS పాథోజెన్స్‌లో ప్రచురించిన ఈ పరిశోధనలో 2017 నుంచి 2021 మధ్య 142 గబ్బిలాల నుంచి కిడ్నీల కణజాల నమూనాలను సేకరించి పరిశోధనలుచేశారు శాస్త్రవేత్తలు. వైరస్‌లు, బ్యాక్టీరియా ,కొత్త పరాన్నజీవిని గుర్తించేందుకు శాస్త్రవేత్తలు జన్యు పరీక్షను ఉపయోగించారు.కొత్తగా కనుగొనబడిన వైరస్‌లలో రెండు హేనిపావైరస్‌లు (Henipaviruses) ఉన్నాయి. ఇవి ఇప్పటికే మానవులలో ,జంతువులలో తీవ్రమైన వ్యాధులు, అధిక మరణాలకు కారణమైన హెంద్రా (Hendra) , నిపా (Nipah) వైరస్‌లకు జన్యుపరంగా చాలా దగ్గరగా ఉన్నాయి.

ALSO READ 200 కోట్ల మందికి అందని మంచి నీరు.. ఆ దేశాల్లో ఎక్కువగా సమస్య..నిపుణుల హెచ్చరిక: ఈ వైరస్‌లు తీవ్రమైన జెనోటిక్ థ్రేట్స్ కలిగి ఉన్నాయని పరిశోధకులు హెచ్చరించారు. అంటే అవి జంతువుల నుంచి మానవులకు సులభంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది. వీటిపై తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం

ఉందని అంటున్నారు నిపుణులు.కొత్త వైరస్‌లు మానవులకు చేరే ముందు జంతువులలో వ్యాప్తి చెందడాన్ని అబ్జర్వ్ చేయడానికి ఇలాంటి మరిన్ని పరిశోధనలు అవసరమని నిపుణులు విశ్వసిస్తున్నారు.

ఈ అధ్యయనంలో ఒక కొత్త పరాన్నజీవి (Klossiella yunnanensis) , రెండు కొత్త బ్యాక్టీరియా జాతులను కూడా కనుగొన్నారు. ఈ పరిశోధన గబ్బిలాలలో వైరస్‌ల వైవిధ్యాన్ని ,మానవులకు సంక్రమించే ప్రమాదాలను మరోసారి స్పష్టం చేస్తుంది. భవిష్యత్ మహమ్మారులను నివారించేందుకు ఇటువంటి అధ్యయనాలు చాలా కీలకమైనవి.

# న్యూస్ రాగానే ట్రంప్ కిందా మీదా... ఏమిటీ బాధ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పలు సంఘర్షణలు, వరుస యుద్ధాలు ఆపుతున్నానన్న సంతోషంలో, సంబరాల్లో ఉన్నారు డొనాల్డ్ ట్రంప్. వీటివల్ల తనకు నోబెల్ శాంతి బహుమతి కూడా వచ్చేలా ఉందనే ఆశల పల్లకిలోనూ ఊయలూగుతున్నట్లు కనిపిస్తున్నారు! ఈ నేపథ్యంలో తాజాగా తెరపైకి వచ్చిన ఓ నివేదిక ట్రంప్ ను టెన్షన్ పెడుతోందని చెబుతున్నారు.అవును... ఇరాన్ పై దాడులు చేసేశాం.. ఇజ్రాయెల్ మొదలుపెట్టిన ఆపరేషన్ రైజింగ్ లయన్ కు ఆపరేషన్ మిడ్ నైట్ హ్యామర్ తో సూపర్ ఫినిషింగ్ ఇచ్చాం.. అదే సమయంలో ఇరు దేశాల మధ్య సీజ్ ఫైర్ అంగీకారం నెలకొల్పాం.. అనుకున్న అని లక్ష్యాలను పూర్తి చేశాం అనే ఆనందంలో ట్రంప్ ఉన్నారని అంటున్నారు. ఆయన కూడా బలంగా క్లెయిం చేసుకుంటున్నారు.సరిగ్గా ఈ సమయంలో... ట్రంప్ కి ఒక చేదు విషయం చెప్పే నివేదిక ఒకటి వెలువడింది. ఇందులో భాగంగా... ఇరాన్ లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అణుకేంద్రాలపై అమెరికా భారీ దాడులకు పాల్పడగా.. ఆ దాడుల్లో ఫోర్డో, నతాంజ్ లు పూర్తిగా నాశనం కాలేదు అంటూ పెంటగాన్ కు చెందిన డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఓ నివేదిక తెరపైకి వచ్చింది.ఇదే సమయంలో... యురేనియం శుద్ధి చేసేందుకు ఉపయోగించే సెంట్రిఫ్యూజ్ లు వంటి కీలక పరికరాలను ఇరాన్ కొన్ని నెలల్లోనే తిరిగి ప్రారంభించుకోవచ్చని ఆ నివేదిక పేర్కొన్నట్లు సీ.ఎన్.ఎన్. తమ కథనంలో రాసుకొచ్చింది. దీంతో... ట్రంప్ కారాలు మిరియాలు నూరుతూ.. కిందా మీదా పడుతున్నారని అంటున్నారు. ఈ సమయంలో ట్రంప్ ట్రూత్ లో ఓ పోస్ట్ పెట్టారు.ఇందులో భాగంగా... అవన్నీ నకిలీ వార్తలు.. చరిత్రలో అత్యంత విజయవంతమైన సైనిక దాడుల తీవ్రతను తగ్గించేందుకు కొన్ని వార్తా సంస్థలు చేస్తున్న ప్రయత్నం ఇది.. ఆయా వార్తా సంస్థలను ప్రజలు నమ్మడం లేదు.. ఇరాన్ లోని అణు కేంద్రాలు పూర్తిగా నాశనమయ్యాయి అంటూ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా రాసుకొచ్చారు.ఇదే సమయంలో... వైట్ హౌస్ కూడా ఈ విషయంపై స్పందించింది. ఇందులో భాగంగా... ఇలాంటి అసత్య కథనాలు అధ్యక్షుడు ట్రంప్ ను కించపరచడమేనని.. ఇరాన్ అణుకార్యక్రమాన్ని నిర్మూలించిన యుద్ధ పైలట్ల ధైర్యసాహసాలను అప్రతిష్ఠపాలు చేసే ప్రయత్నమే ఇదని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ పేర్కొన్నారు.దీంతో... పెంటగాన్ కు

చెందిన డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఇచ్చిన నివేదిక, దీనిపై సీ.ఎన్.ఎన్. రాసిన కథనం ట్రంప్ ను బాగా చికాకు పెట్టినట్లున్నాయని అంటున్నారు పరిశీలకులు. దీనికి తోడు ఇప్పటికే ఇరాన్ అణుపరీక్షలు జరిపిందనే వార్తలు కూడా ట్రంప్ ను కిందా మీదా పడేస్తున్నాయని అంటున్నారు.

# పరారీలో మరో నటుడు.. డ్రగ్స్ కేసులో గాలిస్తున్న పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళ సినీ పరిశ్రమను మరోసారి డ్రగ్స్ కేసు కుదిపేస్తోంది. ఇప్పటికే నటుడు శ్రీరామ్ అరెస్ట్ కావడం.. ఆయన విచారణలో మరో ప్రముఖ నటుడు కృష్ణ పేరు బయటపడటం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ప్రస్తుతం కృష్ణ అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. ఈ కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు.

**శ్రీరామ్ అరెస్ట్‌తో వెలుగులోకి డ్రగ్స్ వ్యవహారం**

ఈ నెల 23న చెన్నైలోని నుంగంబాక్కం పోలీసులు నటుడు శ్రీరామ్‌ను డ్రగ్స్ వినియోగం, పంపిణీ ఆరోపణలపై అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మాజీ ఏఐఏడీఎంకే ఐటీ విభాగ సభ్యుడు టి. ప్రసాద్ ప్రమేయం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రసాద్, శ్రీరామ్‌కు కొకైన్ సరఫరా చేసినట్లు ఆరోపణలున్నాయి.

**విచారణలో బయటపడిన కృష్ణ పేరు**

శ్రీరామ్‌ను సుమారు తొమ్మిది గంటల పాటు విచారించిన పోలీసులు పలు కీలక విషయాలు రాబట్టారు. డ్రగ్స్ వినియోగంలో తనతో పాటు ఉన్న కొంతమంది ప్రముఖుల పేర్లను శ్రీరామ్ వెల్లడించినట్లు సమాచారం. ఈ జాబితాలో ప్రముఖ తమిళ సినీ నటుడు కృష్ణ పేరు కూడా ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

**కృష్ణ పరారీ.. ముమ్మర గాలింపు చర్యలు**

నటుడు కృష్ణ ప్రస్తుతం కేరళలో షూటింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే శ్రీరామ్ అరెస్ట్ అయిన వెంటనే ఆయన అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో చెన్నై పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కృష్ణ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

**కోలీవుడ్, టాలీవుడ్ మధ్య అనుమానాలు**

నటుడు కృష్ణకు తమిళ చిత్ర పరిశ్రమలోని పలువురు యువ దర్శకులు, సంగీత దర్శకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిసింది. అంతేకాకుండా, టాలీవుడ్‌కు చెందిన కొంతమంది నటులతో కూడా పరిచయాలు ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో రెండు ఇండస్ట్రీల మధ్య డ్రగ్స్ నెట్‌వర్క్ ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

**సినీ పరిశ్రమను వెంటాడుతున్న డ్రగ్స్ భయం**

ఈ కేసు తాలూకు పరిణామాలతో కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో కూడా కలకలం రేగింది. ఇప్పటికే డ్రగ్స్ కేసులతో పలువురు యువ నటులు, సంగీత దర్శకులు పోలీసుల నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. సినీ పరిశ్రమలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతోందన్న వాదనలు తాజా కేసుతో మరింత బలం పుంజుకున్నాయి. ండ్రగ్స్ కేసులో నిత్యం కొత్త పేర్లు వెలుగులోకి వస్తుండటంతో సినిమా పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పోలీసుల దర్యాప్తు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని సంచలనాత్మక పేర్లు బయటపడే అవకాశముంది. సినీ రంగాన్ని ఈ మత్తు మాయ విపత్తు ఎటు దారి మళ్లిస్తుందో వేచి చూడాలి.

# కంగారులకు అగ్ని పరీక్ష: స్మిత్, లాబుస్చాగ్నే లేకుండా ఆస్ట్రేలియా ప్లేయింగ్ 11



**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ఓటమి తర్వాత ఆస్ట్రేలియా తొలి టెస్ట్ సిరీస్ ఆడబోతుంది. బుధవారం (జూన్ 25) వెస్టిండీస్ తో తొలి టెస్ట్ కు సిద్ధమైంది. 2025-27 టెస్ట్ ఛాంపియన్స్ షిప్ లో భాగంగా ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. బలహీనమైన వెస్టిండీస్ ను ఆస్ట్రేలియా చిత్తు చేయాలని భావిస్తుంటే.. స్వదేశంలో వెస్టిండీస్ ఆస్ట్రేలియాకు షాక్ ఇవ్వాలని చూస్తుంది. బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఆసీస్ కు కమ్మిన్స్ కెప్టెన్ గా కొనసాగనుండగా.. కొత్త కెప్టెన్ రోస్టన్ ఛేజ్ తొలిసారి వెస్టిండీస్ కు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్లు ఇప్పటికే ప్లేయింగ్ 11 ప్రకటించాయి. ఆస్ట్రేలియా తుది జట్టు విషయానికి వస్తే మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్, లాబుస్చాగ్నే లేకుండానే విండీస్ తో కంగారూల జట్టు టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. నాలుగేళ్లుగా ఆసీస్ జట్టులో రెగ్యులర్ గా ఉంటూ ఎన్నో కీలక ఇన్నింగ్స్ లు ఆడిన మార్నస్ పై ఫైనల్ గా సెలక్టర్లు కొరడా ఝులిపించారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్లో రెండు ఇన్నింగ్స్ (17,22) ల్లో విఫలం కావడంతో అతడిని వెస్టిండీస్ తో టెస్ట్ సిరీస్ కు ఎంపిక చేయలేదు. లాబుస్చాగ్నేతో పాటు స్టీవ్ స్మిత్ తొలి టెస్టుకు ఎంపిక కాలేదు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్లో బవుమా క్యాచ్ అందుకునే క్రమంలో స్మిత్ చేతి వేలికి గాయమైంది. దీంతో స్మిత్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండడం లేదు. ఉస్మాన్ ఖవాజాతో పాటు 19 ఏళ్ళ కుర్రాడు సామ్ కాన్స్టాస్ ఇన్నింగ్స్ ను ఆరంభించనున్నాడు. కామెరాన్ గ్రీన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు. స్మిత్ స్థానంలో వచ్చిన జోష్ ఇంగ్లిస్ నాలుగో స్థానంలో బరిలోకి దిగుతాడు.

ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ వరుసగా ఐదు, ఆరు, ఏడు స్థానాల్లో బ్యాటింగ్ కు వస్తారు. కెప్టెన్ పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హాజిల్‌వుడ్ ఫస్ట్ బౌలర్లుగా కొనసాగనున్నారు. నాథన్ లియాన్ ఏకైక స్పిన్నర్ గా బరిలోకి దిగుతాడు. వెస్టిండీస్ 6 గురు బ్యాటర్లు.. ఒక స్పిన్ ఆల్ రౌండర్.. ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్.. ముగ్గురు పేసర్లతో ప్లేయింగ్ 11 ప్రకటించింది.

**వెస్టిండీస్ (ప్లేయింగ్ XI):**
క్రెయిగ్ బ్రాత్‌వైట్, బ్రాండన్ కింగ్, జాన్ కాంప్‌బెల్, షై హోప్ (వికెట్ కీపర్), కీసీ కార్టీ, జస్టిన్ గ్రీవ్స్, రోస్టన్ చేజ్(కెప్టెన్), జోమెల్ వారికన్, అల్జారి జోసెఫ్, షమర్ జోసెఫ్, జేడెన్ సీల్స్

**ఆస్ట్రేలియా (ప్లేయింగ్ XI):**
ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్స్టాస్, కామెరాన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హాజిల్‌వుడ్

# టీమిండియాతో టెస్ట్ సిరీస్.. సచిన్, ద్రవిడ్ ఆల్‌టైం రికార్డ్స్‌పై రూట్ కన్ను



**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్టుల్లో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఆల్ టైం రికార్డ్ ఒకటి ప్రమాదంలో పడింది. టెస్టు ఫార్మాట్ లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ రికార్డ్ ను ఇంగ్లాండ్ క్రికెటర్ జో రూట్ అధిగమించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. 13 వేల పరుగుల క్లబ్ లోకి చేరుకున్న రూట్.. మరో మూడేళ్లు తన సూపర్ ఫామ్ ను కొనసాగిస్తే సచిన్ రికార్డ్ బ్రేక్ చేసి సరికొత్త చరిత్ర సృష్టిస్తాడు. అయితే అంతకంటే ముందు రూట్ మరో సచిన్ మరో ఆల్ టైం రికార్డ్ పై గురి పెట్టాడు. రూట్ టెస్టుల్లో తన పరుగుల ప్రవాహాన్ని కొనసాగిస్తున్నాడు. లీడ్స్ వేదికగా ఇండియాతో జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్ లో 53 పరుగులు చేసి ఇంగ్లాండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. రూట్ కు ఇది టెస్టుల్లో 66 వ హాఫ్ సెంచరీ. కాగా.. ఈ ఫిఫ్టీతో వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ శివనారాయణ్ చంద్రపాల్ సమం చేసి రెండో స్థానంలో నిలిచాడు. ఓవరాల్ గా టెస్ట్ క్రికెట్ లో 68 హాఫ్ సెంచరీలతో సచిన్ టెండూల్కర్ అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. టీమిండియాతో ఇంగ్లాండ్ మరో నాలుగు టెస్ట్ మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. మొత్తం నాలుగు నుంచి 8 ఇన్నింగ్స్ ఆడే ఛాన్స్ రూట్ కు రావచ్చు. వీటిలో ఒక మూడు హాఫ్ సెంచరీలు చేసిన టెస్ట్ క్రికెట్ లో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన ఆటగాడిగా రూట్ చరిత్ర సృష్టిస్తాడు. సచిన్ పరుగుల రికార్డ్ విషయానికి వస్తే రూట్ మరో 2834 పరుగులు చేయాలి.

**టెస్ట్ క్రికెట్ లో అత్యధిక హాఫ్ సెంచరీలు:**
సచిన్ టెండూల్కర్68
జో రూట్66
శివనారాయణ్ చంద్రపాల్66
రాహుల్ ద్రవిడ్63
అలన్ బోర్డర్63
రికీ పాంటింగ్62

**రాహుల్ ద్రవిడ్ తో సమంగా:**
అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ లో అత్యధిక క్యాచ్ లు పట్టిన ఫీల్డర్ గా చరిత్ర సృష్టించడానికి రూట్ సిద్ధమయ్యాడు. ప్రస్తుతం రాహుల్ ద్రవిడ్ తో కలిసి 210 క్యాచ్ లతో సంయుక్తంగా టాప్ లో ఉన్నాడు. రూట్ మరో క్యాచ్ పడితే టెస్ట్ క్రికెట్ లో ఒక ఫీల్డర్ గా ద
అత్యదిక క్యాచ్ లు పట్టిన ప్లేయర్ గా నిలుస్తాడు. ప్రస్తుతం జరుగుతున్న ఇండియా సిరీస్‌లో రూట్ ద్రవిడ్‌ను అధిగమించే అవకాశం ఉంది.

# హెడింగ్లీ టెస్టులో భారత్ ఓటమికి ఐదు కారణాలు.. అవి ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో శుభమన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు ఓటమి పాలైంది. ఆరంభం అదిరినప్పటికీ ఆ తర్వాత పట్టు సడలించిన భారత జట్టు అందుకు మూల్యం చెల్లించుకుంది. బ్యాటింగ్ లైనప్ రెండుసార్లు కుప్పకూలడం, కీలకమైన క్యాచ్‌లను జారవిడవడం, బౌలింగ్ విభాగంలో వైవిధ్యం కొరవడటం వంటి అంశాలు భారత్ ఓటమికి ప్రధాన కారణమయ్యాయి. ఈ లోపాలను చక్కగా సద్వినియోగం చేసుకున్న ఇంగ్లాండ్ చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. భారత టెస్టు క్రికెట్‌లో మార్పు సంకేతాలు స్పష్టంగా కనిపించాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్లు లేని యువ ఆటగాళ్లతో కూడిన జట్టుకు శుభ్‌మన్ గిల్ సారథ్యం వహించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు సాధించడంతో భారత్ 471 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో మ్యాచ్‌పై భారత్ పట్టు సాధించినట్లేనని అందరూ భావించారు. అయితే, ఆ తర్వాత వరుస వైఫల్యాలు జట్టును దెబ్బతీశాయి. పదేపదే బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలడం, ఫీల్డింగ్‌లో తప్పిదాలు, చివరి ఇన్నింగ్స్‌లో బౌలర్లు తేలిపోవడంతో ఇంగ్లాండ్ జట్టు 371 పరుగుల భారీ లక్ష్యాన్ని అలవోకగా ఛేదించి విజయాన్ని అందుకుంది.

**బ్యాటింగ్ వైఫల్యాలు**
భారత్ తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్ సెంచరీలతో చెలరేగడంతో ఒక దశలో 430/3 పరుగులతో పటిష్ట స్థితిలో నిలిచింది. అయితే, ఆ తర్వాత కేవలం 41 పరుగుల వ్యవధిలో చివరి ఏడు వికెట్లను కోల్పోయింది. 600 పరుగులు దాటుతుందని భావించిన స్కోరు 471 పరుగులకే పరిమితమైంది. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఇదే కథ పునరావృతమైంది. రిషబ్ పంత్, కేఎల్ రాహుల్ రాణించడంతో 333/5 స్కోరుతో మెరుగైన స్థితిలో ఉన్నప్పటికీ, మిడిలార్డర్, లోయర్ ఆర్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. దీంతో మరోసారి కుప్పకూలిన భారత్, అదనంగా 77 పరుగులు మాత్రమే జోడించి 364 పరుగులకు ఆలౌటైంది. అరంగేట్ర ఆటగాడు సాయి సుదర్శన్, చాలా కాలం తర్వాత జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్ అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయారు. టాప్ ఆర్డర్, మిడిలార్డర్ మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది.

**కీలక సమయాల్లో ఫీల్డింగ్ తప్పిదాలు**
రెండు ఇన్నింగ్స్‌లలోనూ భారత ఫీల్డింగ్ పేలవంగా ఉంది. ముఖ్యంగా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ నాలుగు కీలక క్యాచ్‌లను జారవిడిచాడు. బెన్ డకెట్ 97 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇచ్చిన సులువైన క్యాచ్‌ను జైస్వాల్ వదిలేయడం మ్యాచ్‌ను మలుపుతిప్పింది. ఆ తర్వాత డకెట్ 149 పరుగులు చేసి ఇంగ్లండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్రతీ క్యాచ్ డ్రాప్ తర్వాత భారత ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నట్లు స్పష్టంగా కనిపించింది. కేవలం జైస్వాల్ మాత్రమే కాకుండా, స్లిప్‌లోనూ క్యాచ్‌లు నేలపాలయ్యాయి. అవుట్ ఫీల్డర్లు బంతిని అంచనా వేయడంలో తడబడ్డారు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ కూడా కీలక సమయాల్లో వికెట్ల వెనుక తేలిపోయాడు. ఐదో రోజు పిచ్‌పై ప్రతీ పరుగూ కీలకమైన తరుణంలో ఇటువంటి తప్పిదాలు ఇంగ్లాండ్ కు అనేక లైఫ్‌లైన్‌లు ఇచ్చాయి.

# రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టేలా అమ్మడి ప్లాన్..?

మిస్ వరల్డ్ 2025 కోసం ఎరుపు రంగులో మానుషి చిల్లర్ సిజిల్స్





గులాబీ తుఫానులో మెరుస్తున్న రీతూ వర్మ



కన్నడ పరిశ్రమలో ఆరేళ్ల క్రితమే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది అందాల భామ రుక్మిణి వసంత్. హిందీలో అప్ స్టార్స్ అనే సినిమాలో ఎన్.జి.ఓ గర్ల్ గా కనిపించిన రుక్మిణి కన్నడలో బర్ బల్ ట్రియాలజీ కేస్ 1 ఫైండింగ్ వజ్రముని సినిమాలో నటించింది. ఆ సినిమాలో రుక్మిణిని చూసి రక్షిత్ శెట్టి సప్త సాగరాలు దాటి సినిమాలో ఛాన్స్ పట్టేసింది. సప్త సాగరాలు దాటి రెండు భాగాల్లో రుక్మిణి వసంత్ యాక్టింగ్ అదరగొట్టేసింది. సినిమాలో ఆమెను చూసిన యూత్ ఆడియన్స్ అంతా ఆమెకు ఫిదా అయ్యారు. సప్త సాగరాలు దాటి సినిమా తర్వాత రుక్మిణి వసంత్ సౌత్ ఆడియన్స్ కి హోలిలిట్ ఫేవరెట్ అయ్యింది. అమ్మడికి వరుసగా ఇతర భాషల నుంచి ఛాన్స్ లు వస్తున్నాయి. ఇప్పటికే తమిళ్ లో విజయ్ సేతుపతితో ఏస్ సినిమా చేసిన రుక్మిణి వసంత్ శివ కార్తికేయన్ తో మదరాసి సినిమాలో కూడా అవకాశం అందుకుంది. ఇక తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాతో వచ్చినా ఆ సినిమా ఎవరు పట్టించుకోలేదు. లేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. నీల్ తో సినిమా అది కూడా ఎన్టీఆర్ లాంటి స్టార్ తో ఛాన్స్ అంటే అది మామూలు విషయం కాదు. తప్పకుండా రుక్మిణి సౌత్ సినిమాల్లో తన ఇంపాక్ట్ గట్టిగా చూపించేలా ఉందని అనిపిస్తుంది. తనకు యూత్ ఆడియన్స్ లో ఏర్పడిన క్రేజ్ చూస్తే సరిగ్గా ఒక్క బ్లాక్ బస్టర్ పడితే ఇక అమ్మడిని తీసుకెళ్లి టాప్ ప్లేస్ లో పెట్టేలా ఉన్నారు. ఆల్రెడీ కన్నడ నుంచి వచ్చి రష్మిక టాలీవుడ్ ని మాత్రమే కాదు పాన్ ఇండియా లెవెల్ లో సూపర్ సెన్సేషన్ గా మారింది. ఇక ఇప్పుడు రష్మిక తర్వాత రుక్మిణి అదే రేంజ్ ఫాం కొనసాగించాలని చూస్తుంది. రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టే ప్లానింగ్ లో భాగంగానే రుక్మిణి స్టార్ ఛాన్స్ లు పట్టేస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా తప్పకుండా రుక్మిణికి ఆ ఛాన్స్ ఉందనే అనిపిస్తుంది. రుక్మిణి వసంత్ చేస్తున్న ఎన్టీఆర్ సినిమా బ్లాక్ బస్టర్ కొడితే మాత్రం అమ్మడికి ఆపడం ఎవరి వల్లా కాదని చెప్పొచ్చు. ఇదే కాదు మరో రెండు మూడు క్రేజీ ప్రాజెక్ట్స్ కూడా లైన్ లో ఉన్నట్టు తెలుస్తుంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com